
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
శుక్రవారం 11 జూలై 2025




ప్రతి ఎకరాకు నీరు

అదే సీఎం చంద్రబాబు లక్ష్యం

● రూ.3,556.75 కోట్లతో గండికోట-సీబీఆర్, పైడిపాలెం లిఫ్టులు ● కూటమి ప్రభుత్వం రావడంతో జీవం..

- కుందూ-టీజీపీ ఎత్తిపోతల పథకానికి వైసీపీ హయాంలో టెండర్లు పూర్తి
- అయినా గంపడు మట్టి తీయని వైనం
- సర్వే పేరిట ఐదేళ్లు కాలయాపన
- ఆ ప్రాజెక్టులన్నింటికీ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ మంత్రివర్గం ఆమోదం



గండికోట జలాశయం

కడప గడపలో రైతులకు సీఎం చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఏటా అనావృష్టితో తల్లడిల్లే పల్లెసీమలకు సాగునీరు అందించేందుకు పచ్చజెండా ఊపింది. పులివెందుల నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని గండికోట జలాశయం నుంచి పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకాలు సామర్థ్యం పెంపు, తెలుగుగంగ కాలువకు కుందూ జలాలు ఎత్తిపోసే ప్రాజెక్టును జగన్ హయాంలో చేపట్టారు. వైసీపీ ప్రభుత్వం వీటికి టెండర్లు పూర్తి చేసిందే కానీ గంపడు మట్టికూడా తీయలేదు. సర్వే పేరిట కాలయాపన చేస్తూ వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ ప్రాజెక్టులకు జీవం వచ్చింది. వీటితో పాటు రూ.3,146.96 కోట్లతో చేపట్టి పెండింగులో ఉన్న ఏడు ప్రాజెక్టులు కొనసాగించేందుకు బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

(కడప-ఆంధ్రజ్యోతి): జిల్లాలో పులివెందుల నియోజవకవర్గంలో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు, పైడిపాలెం రిజర్వాయర్ కింద పులివెందుల బ్రాంచి కెనాల్ (పీబీసీ), లింగాల కాలువ పరిధిలో దాదాపు 2.32 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. వీటికి ప్రధాన కాలువ లైనింగ్ చేశారే తప్ప పంట కాలువలు, డిస్ట్రిబ్యూటరీల పనులు ఎక్కడికక్కడే వదిలేశారు. అయితే.. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్)కు వరద అంతంత మాత్రంగానే ఉండడంతో కృష్ణా జలాలు మళ్లించాలని వైఎస్ హయాంలో నిర్ణయించారు. దీనికోసం సీబీఆర్‌కు 2,200 క్యూసెక్కులు ఎత్తిపోసేందుకు గండికోట-సీబీఆర్ లిఫ్ట్ చేపట్టారు. 6 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన పైడిపాలెం జలాశయానికి 110 క్యూసెక్కులు ఎత్తిపోసేందుకు గండికోట-పైడిపాలెం ఎత్తిపోతల పథకం చేపట్టారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పనులు మొదలైనా ఆ తరువాత పనులు ఆగిపోయాయి. 2014లో చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టాక, ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనులు పూర్తిచేసి పులివెందులకు కృష్ణా జలాలు అందించారు. ఈ రెండు ఎత్తిపోతల పథకాల లిఫ్ట్ సామర్థ్యం రెట్టింపు చేసి.. తక్కువ సమయంలో చిత్రావతి, పైడిపాలెం జలాశయాలు నింపుతామని 2019లో సీఎంగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ జగన్ ప్రకటించారు. ఆ మేరకు వైసీపీ ప్రభుత్వం 2019 డిసెంబరు 17న రూ.3,556.76 కోట్లకు పరిపాలన అనుమతులు ఇచ్చింది. రూ.2,597.14 కోట్లతో పనులు చేసేందుకు మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ సంస్థ 2021 మార్చి 21న ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సర్వే పేరిట రూ.4.39 కోట్లు ఖర్చు చేసి చేతులెత్తేసింది. వైసీపీ హయాంలో ఐదేళ్లు ఈ ప్రాజెక్టులకు గంపడు మట్టి కూడా తీయలేదు. ఈ పనులకు చంద్రబాబు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

కుందూ - టీజీపీ ఎత్తిపోతలు

తెలుగుగంగ ప్రాజెక్టు కింద మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల పరిధిలో 1,58,454 ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు అందించాల్సి ఉంది. కుందూ నది నుంచి వేలాది క్యూసెక్కులు పెన్నా నదిలోకి వెళుతున్నాయి. దువ్వూరు మండలం జొన్నవరం వద్ద కుందూ నుంచి 1,400 క్యూసెక్కులు ఎత్తిపోసేలా 4 పంపులు (ఒక్కో పంపు 350 క్యూసెక్కులు)తో స్టేజ్-1 ప్రధాన లిఫ్టు స్కీం, అక్కడి నుంచి దువ్వూరు చెరువు వరకు 5 కి.మీలు నాలుగు వరుసలు ప్రెజర్మెన్ పైపులైన్లు, స్టేజ్-2లో అక్కడి నుంచి కుందూ జలాలు ఎస్‌ఆర్-1 జలాశయంలో వేసేలా ఎత్తిపోతల పథకానికి డిజైన్ చేశారు. వీటికి రూ.564.60 కోట్లు మంజూరు చేస్తూ 2019 డిసెంబరు 17న అప్పటి వైసీపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా డిసెంబరులో సొంత జిల్లాకు రావడంతో అదే నెల 23న భారీ ఎత్తున శంకుస్థాపన చేశారు. రూ.543.43 కోట్లతో పనులు చేపడుతామని 2021 మార్చి 8న మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ సంస్థ ఒప్పందం చేసుకుంది. కుందూ ఒడ్డున ఒకే ప్రధాన లిఫ్టు.. అక్కడి టీజీపీ మెయిన్ కెనాల్ 107 కి.మీల దగ్గర నీటిని పోసేలా రెండు వరుసల ప్రెజర్మెన్ 3.2 డయామీటర్ల పైపులైన్‌కు డిజైన్ మార్చారే తప్పా గంపెడు మట్టి కూడా తవ్వలేదు.

వైసీపీ ఐదేళ్ల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాజెక్టులను కొనసాగించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. చివరకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ మంత్రివర్గం ఆమోదం తెలపడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.

ఈ పనులకు మంత్రి వర్గం ఆమోదం

గండికోట-సీబీఆర్, పైడిపాలెం, కుందూ-టీజీపీ ఎత్తిపోతల పథకాలతో పాటు పులివెందుల నియోజకవర్గంలో నిలిచిపోయిన పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొండూరులో దెబ్బతిన్న అక్రిడేట్‌ను నిర్మించేందుకు రూ.5.63 కోట్లతో 550 మీటర్ల నిర్మాణ పనులు కొనసాగించాలని నిర్ణయించింది. జగన్ హయాంలో 2022 డిసెంబరు 30న అనుమతులు ఇచ్చారు. ఇక పీబీసీ మెయిన్ కెనాల్ డ్యామేజీకి ఉలిమెల్ల సమీపంలో రూ.96లక్షల వ్యయంతో పూర్తిచేయనున్నారు. భద్రంపల్లె మేజరు కెనాల్ రూ.2.63 కోట్లతో పనులు కొనసాగనుంది. ఇక బద్వేలులో తెలుగుగంగ కాంపౌండ్‌వాల్‌కు రూ.1.79 కోట్లతో ఆమోదం తెలిపింది. కడపలోని మామిళ్లపల్లెలో చెరువు ఇంటి స్థలాల పేరుతో అన్యాక్రాంతం అవుతోంది. ఈ స్థలానికి బౌండరీ కోసం రూ.1.46 కోట్లకు ఒకే చెప్పింది.

వేడుకగా గురుపౌర్ణమి

జిల్లా వ్యాప్తంగా షిరిడీ సాయిబాబా ఆలయాల్లో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. సాయిబాబాను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దాదాపు అన్ని సాయిబాబా ఆలయాల వద్దా భక్తులు అన్నదానం చేశారు.



ప్రత్యేక అలంకరణలో షిరిడీ సాయిబాబా

మైలవరం నుంచి నీరు విడుదల

మైలవరం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మైలవరం జలాశయం నుంచి పంటల అవసరాల నిమిత్తం ఉత్తర, దక్షిణ కాలువలకు గురువారం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డిలు నీటిని విడుదల చేశారు. మైలవరం జలాశయం నుంచి ఉత్తర కాలువకు 100 క్యూసెక్కులు, దక్షిణ కాలువకు 100 క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకుండా పంట అవసరాల నిమిత్తం కాలువకు నీరు విడుదల చేశామన్నారు. మరో 15 రోజుల్లో గండికోట, మైలవరానికి నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జలాశయ ఈఈ రమేశ్, డీఈలు నరసింహమూర్తి, రంగన్న, మద్దిలేటి, కృష్ణమూర్తి, ఏఈ సుబ్బారావు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఉచిత బియ్యంపై కేంద్ర బృందం విచారణ



కడప కలెక్టరేట్, జూలై 10(ఆంధ్రజ్యోతి): పేదలకు ఉచిత బియ్యం పథకం అమలు తీరు తెన్నులపై జాతీయ ఫుడ్ కార్పొరేషన్ బృందం రెండు రోజులుగా జిల్లాలో పర్యటించి ప్రజల నాడిని తెలుసుకుంటోంది. ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన పథకం కింద కేంద్రం పేదలకు ఉచితంగా అందిస్తున్న బియ్యం వినియోగంపై కార్డుదారుల అభిప్రాయాలను సేకరించేందుకు ఢిల్లీ నుంచి జాతీయ ఫుడ్ కార్పొరేషన్‌కు చెందిన జనరల్ మేనేజరు జేఎస్ సిజు, కర్నూలు డివిజనల్ మేనేజర్ అవతార్ సింగ్, మధు బాబు, డీఎస్‌ఓ శిరీష, డీఎం నాగసుధ తదితరులు కడప, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, సీకేదిన్నె మండలాల్లో బుధ, గురు వారాల్లో పర్యటించారు. పలు రేషన్ దుకాణాలను సందర్శించారు. గోడౌన్‌లను, మార్కెట్ యార్డులను, ఆర్బీకేలను సందర్శించి కార్డు దారులు, రైతులకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 27 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని కార్డుదారులకు వినిపించి వారి అభిప్రాయాలను సేకరించారు. అందులో ఒన్ నేషన్-ఒన్ రేషన్ కార్డు విధానం అంటే దేశంలో ఎక్కడ నుంచైనా రేషన్ పొందవచ్చు అనే అంశంపై అవగాహన ఉందా? లేదా? అని ప్రజాభిప్రాయం సేకరించారు. బియ్యం కొలతల్లో వ్యత్యాసాలు, డీలర్ల పనితీరు తదితర విషయాలపై ప్రజల నాడిని సేకరించారు.

ఇన్‌చార్జి కలెక్టర్‌గా అదితి సింగ్

కలికిరి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): జేసీ అదితి సింగ్‌కు శుక్రవారం నుంచి 10 రోజులపాటు ఇన్‌చార్జి కలెక్టర్‌గా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. మొహాలీ క్యాంపస్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో శుక్రవారం నుంచి ఈ నెల 20 వరకూ జరగనున్న అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ఇన్ పబ్లిక్ పాలసీ (ఏఎంపీపీపీ)లో పాల్గొనేందుకు కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి ప్రభుత్వం అనుమతించింది. ఈ పది రోజులూ ఆయన విధుల్లో ఉన్నట్లుగానే పరిగణించి.. జేసీ అదితి సింగ్‌కు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం ఆదేశాలు జారీ చేశారు.

జడ్పీలో ఏడుగురికి పదోన్నతి

కడప రూరల్, జూలై 10(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులుగా పనిచేస్తున్న ఏడుగురికి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు. వీరిలో కడప జడ్పీ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న ఎస్.అశ్విని, చెమ్ముమియాపేట జడ్పీ హైస్కూల్‌లో జూనియర్ అసిస్టెంటు డి.లక్ష్మీదేవి, మాసాపేట జడ్పీ హైస్కూల్ జూనియర్ అసిస్టెంట్ కె.మాధవికి పదోన్నతి కల్పించారు. అలాగే బద్వేల్ పీఐయు డివిజన్‌లో జూనియర్ అసిస్టెంట్ పి.హబీబుల్లాఖాన్, లింగాల ఎంపీడీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సి.విజయశ్రీకి, గాలివీడు జడ్పీ హైస్కూల్ జూనియర్ అసిస్టెంట్ జె.మదన్‌కుమార్, కడప జడ్పీ కార్యాలయం టైపిస్టు ఐవీ సుధాకర్‌రెడ్డికి పదోన్నతి కల్పించారు.

జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది బదిలీలు

కడప క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పనిచేస్తున్న పోలీసు సిబ్బందిని బదిలీ చేస్తూ ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏఎస్‌ఐ స్థాయి నుంచి కానిస్టేబుల్ వరకు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బందికి స్థానచలనం కల్పించారు. బదిలీ అయిన సిబ్బంది తక్షణమే వారికి కేటాయించిన పోలీసుస్టేషన్‌లో రిపోర్టు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 169 మందిని బదిలీ చేశారు. వీరిలో 24 మంది ఏఎస్‌ఐలు, 32 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు, 111 మంది కానిస్టేబుళ్లను బదిలీ చేశారు.

ఉక్కు వైపు అడుగులు

● స్టీల్‌ప్లాంట్ స్థలాన్ని పరిశీలించిన జేఎస్‌డబ్ల్యూ ప్రతినిధులు



స్టీల్‌ప్లాంట్ స్థలం వద్ద జేఎస్‌డబ్ల్యూ బృందం, కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేశ్‌రెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ తదితరులు

జమ్మలమడుగు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గంలోని కన్నెతీర్థం సమీపంలో స్టీల్‌ప్లాంట్ స్థలాన్ని గురువారం సాయంత్రం జేఎస్‌డబ్ల్యూ ప్రతినిధులు పరిశీలించారు. వీరితో పాటు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, యోగీస్‌బేడీ, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ తదితరులు సందర్శించారు. స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి రైతుల భూముల విషయంలో దాదాపు 150 మందికిపైగా పరిహారం పెండింగ్ ఉందని ఎమ్మెల్యే జిందాల్ ప్రతినిధులకు తెలిపారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం స్టీల్‌ప్లాంట్‌కు కేటాయించిన భూముల సరిహద్దు ఏర్పాటు చేసుకుని వాచ్‌మెన్లను ఏర్పాటు చేసుకుంటామని వారు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభించడానికి దాదాపు 1500 మందికి పైగా అవసరం అవుతారని, స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన భూములను పరిశీలించిన తర్వాత మిషనరీలు తెచ్చుకుంటామని అన్నారు. అనంతరం ప్రముఖ శైవక్షేత్రమైన కన్నెతీర్థం, బాలత్రిపుర సుందరీదేవి, సుందరేశ్వరస్వామి ఆలయాలను సందర్శించారు.

సూర్య, చంద్రప్రభ వాహనాలపై సౌమ్యనాథుడి చిద్విలాసం



చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చిన సౌమ్యనాథుడు

నందలూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం సౌమ్యనాథస్వామి కూర్మాలంకారంలో సూర్యప్రభ వాహనంపై మాడవీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి కృష్ణుడి అలంకారంలో చంద్రప్రభ వాహనంపై మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం సౌమ్యనాథసేవా ట్రస్టు అన్నదాన సత్రంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథస్వామి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు.

పోలీస్‌స్టేషన్ ముట్టడి ఘటనపై

విచారణ ముమ్మరం

- 20 మందికిపైగా పోలీసుల అదుపులో
- కేసు విచారణకు ప్రత్యేక బృందం



వేంపల్లె పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ మురళీనాయక్

వేంపల్లె, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె పోలీస్‌స్టేషన్ ముట్టడి, ఆస్తుల ధ్వంసం ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ ఆధ్వర్యంలో కేసు విచారణ సాగుతోంది. వేంపల్లె పంచాయతీ పరిధిలోని బాలిక అదృశ్యంపై తల్లిదండ్రులు, బంధువులు, ఇతరులు మూడు రోజుల క్రితం ఆందోళనకు దిగిన పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 150 మందికి పైగా కేసు నమోదు చేశారు. హత్యాయత్నం, ఆస్తుల ధ్వంసం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించాలరంటూ కేసులు నమోదు చేశారు. దీనితో పోలీస్‌స్టేషన్ ముట్టడికి వచ్చిన వారు చాలా మంది అజ్ఞాతంలోకి వెళ్లారు. ఈ కేసు విచారణకు పులివెందుల అర్బన్ సీఐ చాంద్‌బాషా, వేముల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, వేంపల్లె ఎస్ఐలు తిరుపాల్‌నాయక్, రంగారావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇప్పటికే 20 మందికిపైగా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. కాగా.. బాలిక అదృశ్యంపై చింతలమడుగుపల్లెకు చెందిన మడక బాబుపై పోక్సోకేసు నమోదు చేశామని డీఎస్పీ తెలిపారు. మొదట మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బాలిక ఆచూకీ లభ్యమయ్యాక పోలీసులు విచారణ చేపట్టారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలిక, తల్లిదండ్రులు ఫిర్యాదు ఇవ్వగా పోక్సో కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఆ యువకుడికి, బాలికకు పరిచయం ఉండేదని, అయినప్పటికి బాలిక కావడంతో యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశామని డీఎస్పీ తెలిపారు.

బంగారుబాటలు వేయాల్సింది తల్లిదండ్రులే

● మెగా పీటీఎంలో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, చిత్రంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, డీఈవో షంషుద్దీన్ తదితరులు

వల్లూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): బడుల్లో చదువుకునే పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సింది తల్లిదండ్రులేనని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మెగా పేరెంట్స్ - టీచర్స్ మీట్-2.0 కార్యక్రమాన్ని వల్లూరు ఆదర్శపాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పేరెంట్స్, టీచర్ల సమావేశాలకు తప్పకుండా తల్లిదండ్రులు వెళ్లాలన్నారు. అలా వెళితే తమపిల్లలు ఎలా మెలుగుతున్నారో తెలుసుకుంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, అక్కడ చదువుకునే వారిలో నైతిక విలువలు పెంపొందించేలా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. కుటుంబంలో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా తల్లికివందనం పేరుతో రూ.13వేలను వారి అకౌంట్ల రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందన్నారు. ఆ డబ్బులను తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసమే ఉపయోగించుకోవాలన్నారు. పాఠశాలలకు సంబంధించి ఏ అభివృద్ధి కార్యక్రమమైనా పేరెంట్స్ కమిటీల ద్వారా నిర్వహించాలన్నారు. చదువుకుని ఉన్నతస్థానంలో ఉన్న విద్యార్థులు తమ పాఠశాలకు స్వచ్ఛందంగా సహాయం చేయాలన్నారు.

ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్నతస్థాయిలో ఉన్నవారిలో చాలామంది చదువుకున్నది ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్నారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ పిల్లలకోసం ఒకగంట అయినా కేటాయించి వారితో మాట్లాడాలని సూచించారు. అలా మాట్లాడడం వల్ల తమ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారో తెలుసుకోవచ్చన్నారు. పిల్లలు సెల్ వాడకం ఎక్కువైందని తల్లిదండ్రులు ఇలాంటివారిపై నిఘా పెట్టాలన్నారు. అనంతరం కళాశాలలో పనిచేస్తూ డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయురాలు దీపను అభినందించారు. తర్వాత తల్లిదండ్రులకు చిన్న చిన్న పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

సమావేశంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డీఈవో షంషుద్దీన్, పీడీఎం స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణకిశోర్, ఎంఈవోలు లిల్లెమ్మ, విజయారెడ్డి, తహశీల్దారు శ్రీవాణి, ఎంపీడీవో రఘురాం, ప్రిన్సిపాల్ సురేశ్‌బాబుతోపాటు టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశం.. పరీక్షే!

- గురుకులాల అధికారుల్లో సమన్వయలోపం
- విద్యార్థుల ప్రవేశాల్లో అయోమయం
- కార్యాలయాలు, కళాశాలల చుట్టూ జనం



బ్రహ్మంగారి మఠంలోని మహాగురుకులం



కడప ఎన్జీఆర్ సర్కిల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఈ ఏడాది విద్యార్థుల ప్రవేశాల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. నిబంధనల ప్రకారం గురుకులాల్లో ప్రతి సంవత్సరం ఐదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ముందుగానే పరీక్షలు నిర్వహించి అందులో వచ్చిన మార్కుల ఆధారంగా రోస్టరు ప్రకారం సీట్లు కేటాయిస్తారు. ఈ ఏడాది 5, 6, 7, 8, 9 తరగతుల్లో మిగిలిపోయిన సీట్లకు గత నెలలో మరోసారి పరీక్షలు నిర్వహించి వారికి వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తున్నారు. ఇందులో ఎవరికి ఎన్ని మార్కులు వచ్చాయి, వారికి ఎక్కడ సీట్లు కేటాయిస్తున్నారన్న విషయంలో స్పష్టత లేదు. మిగిలిపోయిన సీట్లకు విద్యార్థులను భర్తీ చేసుకునే వెసులుబాటును ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు అప్పగించారనేది సమాచారం. ఈ క్రమంలో మెరిట్ ఆధారంగా కాకుండా ఇష్టానుసారం సీట్లు కేటాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

కార్యాలయాల చుట్టూ

వేసవి సెలవుల్లోనే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు పరీక్షలు నిర్వహించారు. కొన్ని కారణాల చేత రాత పరీక్ష రాయలేని విద్యార్థులు గురుకుల విద్యాలయాల్లో సంప్రదించగా సీట్లు మిగిలిపోతాయి, మీ వివరాలు ఇవ్వండి అంటూ ఒక ప్రత్యేక రిజిస్టరు పెట్టి అందులో నమోదు చేసుకున్నారు. కళాశాలలు తెరిచే సమయానికి వీరు గురుకులాల్లో సంప్రదిస్తే ప్రవేశపరీక్ష రాసిన వారందరూ చేరిన తరువాత మీకు ఫోను చేస్తామని చెప్పారు. దీంతో చాలామంది విద్యార్థులు ఫోన్ల కోసం ఎదురు చూశారు. ఇదిలా ఉండగా ప్రవేశపరీక్ష రాయలేని విద్యార్థులకు సీట్ల కేటాయింపు కోసం వచ్చిన వినతులను కలెక్టరు దృష్టికి తీసుకెళ్లి ఆయన అనుమతి తరవాత ప్రవేశాలు చేపడతామని జిల్లా సమన్వయ అధికారి చెప్పారని కొంతమంది చెబుతున్నారు. ఇవేవీ కాదని కళాశాలల్లోనే ప్రిన్సిపాల్స్ ఇంటర్మీడియట్ ప్రవేశాలు పూర్తిచేయడంతో

- మిగతా 6వ పేజీలో

థాయ్‌లాండ్‌లో యువకుల అదృశ్యంపై
డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు



వివరాలు తెలుసుకుంటున్న డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

రాజంపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా నుంచి థాయిలాండ్‌కు జీవనోపాధి కోసం వెళ్లిన ముగ్గురు యువకుల ఆచూకి తెలియజేయాలని రాజంపేటకు చెందిన పూజారి గిరిజా కోరారు. ఈ మేరకు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వారి ఆచూకి కనుగొనాలని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను విజయవాడలోని రాష్ట్ర సచివాలయంలో ఆమె కలిసి వినతి పత్రం అందజేశారు. కాగా ఆయన వెంటనే స్పందించి వారికి న్యాయం చేస్తామని తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. రాజంపేట పట్టణం ఎస్వీ నగర్‌కు చెందిన ఓ యువకుడితో పాటు మరో ఇరువురు ఉద్యోగ నిమిత్తం మూడు నెలల కిందట థాయిలాండ్‌కు వెళ్లగా ఇంతవరకు వారి సమాచారం తెలియడం లేదన్నారు. అంతేకాక మదనగోపాలపురం, కడప, విజయనగరం, విశాఖపట్టణం, హైదరాబాదు నుంచి మరికొందరు కూడా వెళ్లారని, వీరి ఆచూకి కోసం ఎంత ప్రయత్నిస్తున్నా ఎవరూ తెలపడం లేదని, ఈ విషయమై ఇప్పటికే ఎందరో నాయకలను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నాటుసారా విక్రేత అరెస్టు



నిందితుడిని చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

కలికిరి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్లవోలు గ్రామంలో నాటుసారా విక్రయిస్తున్న ఆవుల మల్లికార్జునను అరెస్టు చేసినట్లు వాల్మీకిపురం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.లత తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు అక్రమంగా నాటుసారా అమ్ముతున్న మల్లికార్జున వద్ద నుంచి 17 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి అనంతరం రిమాండుకు పంపినట్లు ఆమె చెప్పారు. మల్లికార్జునను విచారించగా గోళ్లతోపుకు చెందిన బి.మణికంఠ తనకు నాటుసారా సరఫరా చేశాడని అంగీకరించినట్లు సీఐ పేర్కొన్నారు. మణికంఠ కోసం ప్రయత్నించగా పరారీలో ఉ న్నట్లు తేలిందని చెప్పారు. అతడిపై కూడా కేసు నమోదు చేశామన్నారు. దాడుల్లో తనతో పాటు ఎస్ఐ సుభాషిణి, హెచ్‌సీ బాలయ్య, సిబ్బంది సలీం, షేర్ ఆలీ పాల్గొన్నారని వివరించారు.

పైపులు, కేబుల్‌కు నిప్పు

పెద్దతిప్పసముద్రం జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పట్టేవాండ్లపల్లె పంచాయతీ పరిధిలోని కమ్మచెరువులో ఓ నిరుపేద కుటుంబీకుడు దార సోమశేఖర్ పొలం వద్ద కేబుల్ వైరు, పీవీసీ పైపులకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని గురువారం బాధితుడు పోలీసులకు పిర్యాదు చేశాడు. తమ గ్రామ శివారులో పొలంలో బోరువేసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించుకుంటుంటే బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వలన తమ పొలంలో అమర్చుకున్న పైపులు, బోరు మోటర్‌కు అమర్చిన విద్యుత్ కేబుల్ పూర్తిగా దగ్ధమైందన్నారు. సుమారు రూ 60 వేలు నష్టం వాటిల్లిందని క్షేత్రస్థాయిలో పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు.

మహిళ ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న సుగుణ

బి.కొత్తకోట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోళ్లపల్లెకు చెందిన వివాహిత సుగుణ (30) గురువారం ఉదయం క్రిమిసంహారిణి తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆరునెలల కిందట ఓ వ్యక్తి వద్ద అప్పుచేసి తీర్చలేకపోవడంతో అతను వేధించాడని, అవమానం భరించలేక, చేసిన అప్పు తీర్చలేక సుగుణ ఆత్యహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె మదనపల్లెలో చికిత్స పొందుతోంది. మిగతా వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

నంది వాహనంపై దర్శనమిచ్చిన సిద్ధేశ్వర స్వామి

రాజంపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : అన్నమయ్య ఇలవేల్పు దేవుళ్లు సిద్ధేశ్వర, చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం నందివాహనంపై సిద్ధేశ్వర, చెన్నకేశవస్వామి దర్శనమిచ్చారు. గురువారం సాయంత్రం తాళ్లపాక పురవీధుల్లో వాహన మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి నంది వాహనంపై చెన్నకేశవ సిద్ధేశ్వరస్వాములు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

అమ్మో.. టమోటాల వాహనాలా..!

- మార్కెట్‌కు త్వరగా వెళ్లాలని అధిక వేగం
- 90 శాతం ప్రమాదాలు టమోటా వాహనాలతోనే...
- జాతీయ రహదారిలో ఊసేలేని పోలీస్ పెట్రోలింగ్





ములకలచెరువు మార్కెట్‌కు టమోటాలు తీసుకొచ్చిన వాహనాలు - వేపూరికోట సమీపంలో ప్రమాదానికి గురైన టమోటాలు తీసుకెళ్తున్న వాహనం

ములకలచెరువు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మార్కెట్‌కు టమోటాలు తీసుకెళ్తున్న వాహనాలు హడలెత్తిస్తున్నాయి. సమయానికి టమోటాలు మార్కెట్‌కు తీసుకెళ్లాలని అతివేగం, అజాగ్రత్తగా డ్రైవర్లు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. వేగాన్ని అదుపు చేయలేక ఎదురుగా వస్తున్న వాహనాలపై దూసుకెళ్తూ చుక్కలు చూపిస్తున్నారు. ముంబాయి-చెన్నై జాతీయ రహదారిలో 90 శాతం ప్రమాదాలు టమోటా వాహనాలతోనే జరుగుతున్నాయి. ములకలచెరువు మార్కెట్‌కు ప్రతిరోజూ వందలాది వాహనాలు టమోటాలు తీసుకుని వస్తున్నాయి. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ములకలచెరువు, బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, పెద్దమండ్యం, తంబళ్లపల్లె మండలాలతో పాటు మదనపల్లె మండలం, శ్రీసత్యసాయి జిల్లా తదితర ప్రాంతాల నుంచి టమోటాలను ఇక్కడి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. ముఖ్యంగా టమోటాలు మార్కెట్‌లో దించేసి ఖాళీగా వెళ్తున్న వాహనాలు అత్యంత వేగం, ఇష్టానుసారంగా వెళ్తుండడంతో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఇటీవల చోటు చేసుకున్న ప్రమాదాల్లో కొన్ని

- ముంబాయి-చెన్నై జాతీయ రహదారిలోని వేపూరికోట పంచాయతీ ఆవులవారిపల్లె క్రాస్ వద్ద ఇటీవల భారీ పరిమాణం గల ఇనుప పైపులతో వెళుతున్న లారీని టమోటాలు తీసుకెళ్తున్న బొలెరో వాహనం ఢీకొంది. లారీలో ఉన్న ఇనుప పైపులు బొలెరో వాహనం మీద పడడంతో బి.కొత్తకోట మండలం కోటావూరు పంచాయతీ పాత కురవపల్లెకు చెందిన రైతులు బగ్గల రాజన్న (55) దుర్మరణం చెందగా మరో రైతు తీవ్రంగా గాయపడ్డాడు. లారీని ఢీకొన్న బొలెరో వాహనం రోడ్డుకు అడ్డంగా ఉండడంతో జాతీయ రహదారిలో రోడ్డుకు ఇరువైపులా 10 కిలో మీటర్ల మేరకు ట్రాఫిక్ స్తంభించి వాహనాలు బారులుతీరి నిలిచిపోయాయి.
- మండలంలోని వేపూరికోట క్రాస్‌లో మే 21వ తేదీ ద్విచక్రవాహనాన్ని టమోటాలు తీసుకెళ్తున్న ఐచర్ ఢీకొనడంతో దేవళచెరువుకు చెందిన అమ్మాజాన్ దుర్మరణం చెందింది. ఐచర్ వేగంగా వచ్చి రోడ్డు పక్కన వెళుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.
- ముంబాయి-చెన్నై జాతీయ రహదారిలోని ములకలచెరువు రైల్వే గేటు వద్ద ఈ ఏడాది ఏప్రిల్ 14న టాటాఏస్ వాహనం ఢీకొనడంతో శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా ముదిగుబ్బకు చెందిన కుళాయప్ప (60) దుర్మరణం చెందగా నారాయణస్వామితో పాటు మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.
- ఈ ఏడాడి ఫిబ్రవరిలో జాతీయ రహదారిలోని కదిరినాథునికోట క్రాస్ సమీపంలో రోడ్డు దాటుతున్న గోళ్లపల్లెకు కొండా సూర్యనారాయణను టమోటాలు మార్కెట్‌లో దించి వస్తున్న బొలెరో వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో సూర్యనారాయణ దుర్మరణం చెందాడు. ఇలా టమోటా వాహనాలతో ఎన్నో ప్రమాదాలు జరిగిన పలువురు గాయపడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇక ములకలచెరువు నుంచి మదనపల్లె వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలు టమోటా వాహనాలతోనే అధికంగా జరిగాయి.

ఊసేలేని పోలీస్ పెట్రోలింగ్

ముంబాయి-చెన్నై జాతీయ రహదారిలో పోలీస్ పెట్రోలింగ్ ఊసేలేదు. జాతీయ రహదారి కావడంతో నిత్యం వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. ములకలచెరువు నుంచి మదనపల్లె వరకు 42 కిలోమీటర్ల జాతీయ రహదారిని విస్తరణ చేసి కొత్తగా రోడ్డు వేశారు. దీంతో వాహనాలు అతి వేగంగా రాకపోకలు సాగిస్తుండడంతో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

వాహనాల వేగాన్ని నియంత్రించడానికి జాతీయ రహదారిలో పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ఉంటాయి. అలాగే స్పీడ్ టెస్ట్ పరికరాల వాహనాలు కూడా ఉంటాయి. అయితే ఈ మార్గంలో పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు, స్పీడ్ టెస్ట్ పరికరాల వాహనాలు లేకపోవడంతో వాహనాల వేగాన్ని నియంత్రించి ప్రమాదాలు నివారించే చర్యలు లేకుండా పోయాయి.

వేగం చూస్తుంటే భయమేస్తోంది



మార్కెట్‌కు టమోటాలు తీసుకెళ్లే వాహనాల వేగం చూస్తుంటే భయమే స్తోంది. ఇటీవల మదనపల్లెకు వెళ్లి తిరిగి వస్తుండగా టమోటాలు తీసుకెళ్తున్న ఐచర్ వాహనం వేగంగా కారు మీదకు వస్తుండగా డ్రైవర్ చాకచక్యంగా పక్కకు వచ్చేశాడు. లేదంటే ప్రమాదానికి గురయ్యేవాళ్లం. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని జాతీయ రహదారిలో వాహనాల వేగం నియంత్రణకు పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలి.

- వెంకటరమణ, ములకలచెరువు

సాయంత్రమైతే ట్రాఫిక్ జామ్

ములకలచెరువులో సాయంత్రమైతే భారీగా ట్రాఫిక్ స్తంభించిపోతోంది. మార్కెట్‌కు టమోటాలు తీసుకొస్తున్న వాహనాల్లోని కాయలను దించి తరువాత స్థలం చాలక బయటకు పంపుతున్నారు. దీంతో మార్కెట్ యార్డు సమీపంలోని ముంబాయి-చెన్నై జాతీయ రహదారిలో వాహనాలు రోడ్డుకు ఇరువైపులా నిలిపేస్తున్నారు. ప్రతిరోజూ మార్కెట్ యార్డు నుంచి బంగ్లా వరకు వాహనాలు రోడ్డుకు ఇరువైపులా బారులు తీరుతున్నాయి. దీంతో జాతీయ రహదారిలో రాకపోకలు సాగించే ఇతర వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది.



జాతీయ రహదారిలో రోడ్డుకు ఇరువైపులా నిలిపిన టమోటా వాహనాలు

సాయంత్రమైతే ట్రాఫిక్‌జామ్



ములకలచెరువులోని మార్కెట్‌యార్డు వద్ద జాతీయ రహదారిలో ప్రతిరోజూ ఇరువైపులా టమోటా వాహనాలు నిలుపుతుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా నిలిపేస్తున్నారు. రాత్రయితే ఏ ప్రమాదం జరుగుతుందోనని భయమేస్తోంది. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఆర్టీసీ బస్టాండు స్థలంలో వాహనాలు నిలిపేలా చర్యలు తీసుకోవాలి.

- మతీన్‌బాషా, ములకలచెరువు

రూ. 13 లక్షల విలువైన ఎర్రచందనం పట్టివేత

- రెండు వాహనాలు సీజ్... ఇద్దరు స్మగ్లర్ల అరెస్ట్



ఎర్రచందనం దుంగలతో పట్టుబడ్డ స్మగ్లర్ల అరెస్ట్ చూపుతున్న దృశ్యం

పీలేరు రూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): శేషాచలం అడవుల నుంచి అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న రూ.13 లక్షల విలువైన ఎర్రచందనం పట్టుకున్నట్లు పీలేరు ఫారెస్ట్ ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్‌వో గురుప్రభాకర్ తెలిపారు. గురువారం ఆయన పీలేరు ఫారెస్ట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పులిచెర్ల-కల్లూరు మార్గంలోని రైల్వే వంతెన వద్ద ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గురువారం తెల్లవారుజామున పులిచెర్ల నుంచి కల్లూరు వైపు అతివేగంగా టాటా ఇన్‌ట్రా వీ20 వాహనం వచ్చిందన్నారు. ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేస్తుండగా మరో టవేరా వాహనం వచ్చిందన్నారు.

ఇంతలోనే టవేరా వాహనంలోని ఒకరు వాహనం నుంచి దూకి చీకట్లోకి పారిపోయినట్లు తెలిపారు. అప్రమత్తమైన ఫారెస్ట్ అధికారులు ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. రెండు వాహనాలను తనిఖీ చేయగా అందులో సుమారు 200 కిలోల బరువు గల 8 ఎర్రచందనం దుంగలు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. పట్టుబడిన ఎర్రచందనం, రెండు వాహనాలు, ఇద్దరు స్మగ్లర్లను పీలేరు ఫారెస్ట్ కార్యాలయానికి తరలించి విచారించగా ఇద్దరు స్మగ్లర్లు తిరుపతి బొమ్మగుంట ప్రాంతానికి చెందిన నరసింహులు, పవన్ కల్యాణ్‌గా గుర్తించామన్నారు. వీరు రుయా ఆస్పత్రిలో అంబులెన్స్ డ్రైవర్లుగా పనిచేస్తున్నట్లు విచారణలో వెలుగు చూసిందన్నారు. మరో ప్రధాన స్మగ్లర్ మల్లికార్జున పారిపోయినట్లు తెలిపారు. పారిపోయిన స్మగ్లర్‌ను త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఆయన చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో ఎఫ్‌ఆర్‌వో ఎస్.చంద్ర శేఖర్, ఎస్ఎస్ఓ కె.ప్రకాష్‌కుమార్, ఎఫ్‌బీఓలు కె.ప్రతాప్, పి.రెడ్డిప్రసాద్ ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు, సిబ్బంది సేవలందించాలని మార్గదర్శకులను, బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతంగా చేయాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతిలోని సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పీ-4 కార్యక్రమం, ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణ, మలేరియా డెంగ్యూ తదితర వ్యాధుల వ్యాప్తి, తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనల మేరకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంక్షేమ శాఖల వారి పరిధిలో ఉన్న హాస్టళ్లను అన్నింటిని తనిఖీ చేసి నివేదికలను సమర్పించాలన్నారు. కమ్యూనిటీ శానిటేషన్ సెంటర్లకు సంబంధించిన వెంటనే చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ ఎస్ఈ ప్రసన్నకుమార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాకాంబరి అలంకారంలో అమ్మవారు



రాయచోటిటౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం గురుపౌర్ణమి సందర్భంగా గురువారం పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో భద్రకాళీ అమ్మవారు శాకాంబరి మాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో డీవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శంకరయ్య, కృష్ణయ్య స్వాములు అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తదితర ఫలాలతో శాకాంబరీదేవిగా ప్రత్యేకంగా అలంకరించారు. గురుపౌర్ణమిని పురష్కరించుకుని ఆలయంలో వ్యాస మహర్షి రేణుకాచార్యుల వారికి అర్చక స్వాములు భక్తులు కలిసి గురుపూజ కార్యక్రమాన్ని నిర్వహించి గురుపూజోత్సవ విశిష్టత గురించి తెలియజేశారు. స్థానికులతో పాటు కన్నడ భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

రైల్వేకోడూరు మార్కెట్ కమిటీ
చైర్‌పర్సన్‌గా వరలక్ష్మి

కలికిరి, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రైల్వేకోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్‌పర్సన్‌గా పగడాల వరలక్ష్మిని నియమించింది. స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గౌరవాధ్యక్షుడిగా చిన్నం శివయ్యను ఉపాధ్యక్షుడిగా నామినేట్ చేశారు. పాలకవర్గ సభ్యులుగా బచ్చు రామచంద్ర, ఎస్.బాలసుబ్రమణ్యం, సి.నాగేశ్వర రాజు, కనుపర్తి శంకరయ్య, కటికం సుబ్రమణ్యం, కాటూరి నరసింహులు, కేతు రజినీకాంత్‌రెడ్డి, ముత్యాల సురేఖ, గద్దె పెంచలయ్య, యమలా నాగేశ్వరి, నల్లంశెట్టి చిన్నయల్లయ్య, షేక్ మహబూబ్ బాషా, తుపాకుల పెంచలయ్యలను నియమించారు. ఇక చిట్వేలి సింగిల్ విండో పర్సన్ ఇన్‌చార్జీని, కోడూరు వ్యవసాయ శాఖ ఏడీ, కె.బుడుగుంటపల్లె సర్పంచ్‌ను, జిల్లా మార్కెటింగ్ శాఖ డీఏటీ పదవుల రీత్యా నియమింపబడ్డారు.

ప్రవేశం.. పరీక్షే!

- గురుకులాల అధికారుల్లో సమన్వయలోపం
- విద్యార్థుల ప్రవేశాల్లో అయోమయం
- కార్యాలయాలు, కళాశాలల చుట్టూ జనం

(5వ పేజీ తరువాయి)

అంతా అయోమయంగా మారింది. ఈ క్రమంలో ఇటు కలెక్టర్ కార్యాలయం, అటు కళాశాలల చుట్టూ విద్యార్థులు, వా రి తల్లిదండ్రులు తిరుగుతున్నారు. సీట్ల భర్తీ విషయంలో అధికారుల సమన్వయ లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

రెండు జిల్లాల్లో 23 గురుకులాలు

వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల్లో 23 గురుకులాలు ఉన్నాయి. ఇందులో గండిక్షేత్రం, బ్రహ్మంగారిమఠం, సగిలేరు, పులివెందుల, బి.కొత్తకోట, రామాపురం, రైల్వేకోడూరు సాంఘిక సంక్షేమ గురుకులాలు బాలురకు నిర్వహిస్తున్నారు. బాలికలకు సంబంధించి చిన్నచౌకు, పులివెందుల, గుండ్లకుంట, మడకలవారిపల్లె, రాజుపాలెం, కొండాపురం, కమలాపురం, పీలేరు, బురకాయలకోట, మదనపల్లె, వాల్మీకిపురం, రాయచోటి, దేవపల్లె, ఆడపూరుతో పాటు లక్కిరెడ్డిపల్లెల్లో గురుకుల పాఠశాలలున్నాయి. ఇందులో 14,250 సీట్లకు గాను 13,395 సీట్లు విద్యార్థులకు కేటాయించామని ఏపీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యాలయ అధికార యంత్రాంగం పేర్కొంది. మిగిలిన 855 సీట్లకు ఈ నెల 15న కౌన్సెలింగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

మహాగురుకులం వైపే అందరి నడక

వైఎస్సార్ కడప జిల్లాలోని బ్రహ్మంగారిమఠంలో ఏర్పాటు చేసిన మహా గురుకులం వైపే విద్యార్థుల అడుగులు పడుతున్నాయి. చాలా గురుకులాల్లో మౌలిక వసతులు కొరవడడం, సక్రమంగా విద్యాబోధన జరగకపోవడంతో ప్రతి సంవత్సరం సీట్లు మిగిలిపోతూ వచ్చాయి. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, కలెక్టర్ శ్రీధర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని మహాగురుకులంలో ఆధునాతన వసతులు కల్పించడంతో పాటు సీట్ల భర్తీకి విరివిగా ప్రచారం జరగడంతో ఎక్కువమంది అందులో చేరేందుకు మొగ్గు చూపుతున్నారు.

దీంతో ఈ గురుకులంలో ఇప్పటికే సీట్లు భర్తీ అయిపోయాయని అంటున్నారు. అయితే పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా కాకుండా ప్రిన్సిపాల్, సిబ్బంది ఇష్టానుసారంగా ప్రవేశాలు కల్పించడంతో చాలామంది మెరిట్ విద్యార్థులు నష్టపోయే పరిస్థితి కనిపిస్తోంది. రోస్టర్ ప్రకారం కొన్ని కులాల సీట్లు మిగిలి పోయాయని వీటిని అదే కేటగిరీలో వేరే కులాల వారికి కేటాయించాలని కొందరు కోరుతున్నారు. దీనిపై కలెక్టర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సీటు అయితే ఎక్కడో చోట లభ్యమవుతుంది. ఇంటర్మీడియట్‌కు సంబంధించి సీట్లు ఎక్కడ ఉన్నాయనేది పరిశీలిస్తున్నాం. బ్రహ్మంగారిమఠం మహాగురుకులంలో దాదాపు అడ్మిషన్లు పూర్తయ్యాయి. పాఠశాల విద్యకు సంబంధించి సీట్లు అలాట్ చేసిన జాబితా కూడా కార్యాలయంలో అందుబాటులో ఉంచాం.

- ఉదయశ్రీ, గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ వెంకటేశ్వర్లు

రాయచోటిటౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పర్యటన చేస్తున్న ఆయన గురువారం ఉమ్మడి కడప జిల్లాకు వచ్చిన సందర్భంగా రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగానే ఉందని, ఉద్యోగులు కూడా అదే స్థాయిలో ఉన్నారని చెప్పారు. అయితే గత ప్రభుత్వం 12వ పీఆర్‌సీని అమలు చేస్తానని చెప్పి అమలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్‌సీ అమలు చేస్తానని చెప్పినా ఇంతవరకు అమలు చేయలేదని, పీఆర్‌సీ కమిటీని వేయకుండా కాలయాపన చేస్తుండడంతో ఉద్యోగుల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావన పెరుగుతోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పీఆర్‌సీని అమలు చేసిందని, ఇక్కడ కూడా వెంటనే పీఆర్సీని అమలు చేసి ఉద్యోగుల్లో వ్యతిరేక భావనలు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏపీ జేఏసీ అమరావతి నేతలు నరసింహాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



చిన్నమండెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కడప- బెంగుళూరు జాతీయ రహదారిపై మల్లూరు క్రాస్ వద్ద గురువారం ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో శెట్టిపల్లి కొండారెడ్డికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చిన్నమండెం మండలం కొత్తపల్లికి చెందిన శెట్టిపల్లి కొండారెడ్డి ద్విచక్రవాహనంలో తమ ఊరు నుండి మల్లూరు రూల్ వెళ్లాల్సి ఉండగా మల్లూరు క్రాస్ వద్దకు రాగానే క్రాస్ వద్దకు రాగానే వెనుక వైపునుంచి వస్తున్న కారు ఢీకొన టడంతో కొండారెడ్డికి కాళ్లు చేతికి తీవ్ర గాయమైనట్లు స్థానికులు తెలిపారు. వెంటనే అతన్ని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కొర్రపాడు రోడ్డు విస్తరణకు మోక్షం ఎప్పుడో..!


విస్తరించాల్సిన కొర్రపాడు రోడ్డు

- కట్టడాల తొలగింపునకు రూ.13 కోట్లు
- భూసేకరణకు రూ.44 కోట్లు
- రోడ్డు నిర్మాణానికి రూ.18 కోట్లు
- నిధుల మంజూరుకు ఎమ్మెల్యే యత్నం

ప్రొద్దుటూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రధాన రోడ్ల విస్తరణ జరగాల్సి వుంది. పట్టణంలోని నాలుగు దిక్కుల నాలుగు ప్రధాన రహదారులు వున్నాయి. మైదుకూరు రోడ్డు, కొర్రపాడు రోడ్డు, జమ్మలమడుగు రోడ్డు, ఎర్రగుంట్ల రోడ్లు వున్నాయి. వీటిని మాస్టర్‌ప్లాన్ రోడ్ల విస్తరణలో చేర్చినప్పటికీ ఇప్పటికి కేవలం మైదుకూరు రోడ్డు మాత్రమే 100 అడుగుల విస్తీర్ణంతో కొంత శాతం మేర విస్త రణ జరిగింది. ఇంకా పూర్తి స్థాయిలో మున్సిపాలిటీ లిమిట్స్‌లో జరగాల్సి వుంది. ఇందుకు కొందరు భవన యజమానులు కోర్టుకు వెళ్లడంతో మైదుకూరు రోడ్డు విస్తరణ పనులు ఆగిపోయాయి. అయితే కొర్రపాడు రోడ్డు విస్తరణ పనులను గత టీడీపీ ప్రభుత్వం మొదలు పెట్టిన తరువాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ఆ పనులు ఆగిపోయాయి. తిరిగి కూటమి ప్రభుత్వం రావడంతో కొర్రపాడు రోడ్డు విస్తరణ పనులను చేపట్టడానికి ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మళ్లీ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా అయిన ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణను సైతం కలిసి నిధులు మంజూరు చేయాలని కోరారు.

వంద అడుగుల విస్తరణ

మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆధ్వర్యంలో కొర్రపాడు రోడ్డును 100 అడుగుల మేర విస్త రణకు భవనాలకు మార్కింగ్ వేశారు. దాదాపు 85 కట్టడాలను గుర్తించారు. వీటిని తొలగించాలంటే భవన యజమానులకు పరిహారంగా దాదాపు రూ.13 కోట్లు చెల్లించాల్సి వుంటుందని మార్కెట్ వాల్యూ ప్రకారం అంచనా వేశారు. అలాగే రోడ్డు విస్తరణకు భూమిని కోల్పోయే వారికి నష్టపరిహారంగా దాదాపు రూ.44కోట్ల మేర చెల్లించాల్సి ఉంటుందని అంచనా వేశారు.

నిధులు విడుదలైతే పనులు ప్రారంభం

కొర్రపాడు రోడ్డు విస్తరణలో కట్టడాల తొలగింపు చేపట్టాలంటే భవన యజమానులకు రూ.13కోట్ల మేర నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుంది. ఆ నిధులు విడుదల కాగానే కట్టడాలు తొలగింపు పనులు చేపడతాం. రోడ్డు విస్తరణకు భూమి కోల్పోయే బాధితులకు ప్రభుత్వం టీడీఆర్ బాండ్లు జారీ చేస్తుంది. రోడ్డు నిర్మాణ పనుల కోసం ఆర్‌అండ్‌బీ ఇచ్చిన రూ.5.85 కోట్ల నిధులతో పనులు మొదలు పెడతారు.

-చింతా రవిచంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్, ప్రొద్దుటూరు.

రూ.44కోట్లకు టీడీఆర్ బాండ్లు

భూసేకరణకు మాత్రం టీడీఆర్ బాండ్లను జారీ చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. కానీ భూమి కోల్పోయే బాధితులు మాత్రం తమకు టీడీఆర్ బాండ్లు వద్దని.. నష్టపరిహా రం నగదు రూపంలోనే కావాలని కోరుతున్నారు. అయితే కొందరు మాత్రం టీడీఆర్ బాండ్లకైనా ముందుకు వచ్చారు. మరికొందరు పేదలు ముఖ్యంగా ఎర్రన్న కొట్టాలకు చెందిన ఎస్సీలు తమ ఇళ్లు పోతే తాము ఎక్కడ జీవించాలని.. ఎటువంటి పరిస్థితిలో అంగీకరించమని చెబుతున్నారు. అయితే పేదల ఇళ్ల నిర్మాణాలు తొలగిస్తే వాటికి నష్టపరిహారంతో పాటు ప్రభుత్వం ఉచితంగా రెండు సెంట్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణా నికి రుణం కూడా అందజేస్తుందని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సంబంధిత ఎస్సీల పెద్దలతో చర్చించి హామీ ఇచ్చారు.

రూ.5.85 కోట్లు నిధులు విడుదల

కొర్రపాడు రోడ్డు నిర్మాణానికి సంబంధించి రూ.5.85 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఆర్‌అండ్‌బీశాఖ నుంచి జీవో ఎంఎస్ నెం 151ను 29.3.2025న ప్రభుత్వం విడుదల చేసింది. అయితే 1.97 కిమీటర్ల మేర చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు ఈ నిధులు ఏ మాత్రం సరిపోవు. ఈ రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్స్ షిఫ్టింగ్ పనులకు, రోడ్డుకు ఇరువైపుల కాలువల నిర్మాణానికి, ఫుట్ పాత్ ఏర్పాటుకు రోడ్డు మధ్య డివైడర్లు, మొక్కల ఏర్పాటుతో పాటు బ్యూటిఫికేషన్, ఎలక్ట్రిఫికేషన్ పనులకు కలిపి దాదాపు మరో రూ.12 కోట్లు కావాల్సి వస్తుందని అంచనా వేశారు. ఈ రూ.12కోట్ల నిధుల మంజూరు కోసం గత ఏడాది డిసెంబరులోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపా రు. ఈ నిధులు ఆర్‌అండ్‌బీ మంజూరు చేస్తే పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ఇక కట్టడాల తొలగింపు పరిహారం రూ.13కోట్ల విడుదలైతే రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతాయి. అయితే మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్‌శాఖ ఈ నిధులు విడుదల చేయాల్సి వుంది. ఆమేరకు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణను కలిసి విన్నవించారు. ఈ నిధులకు మోక్షం లభించి నట్లయితే కొర్రపాడు రోడ్డు విస్తరణ జరిగి ప్రొద్దుటూరు అభివృద్ధి గాడిన పడినట్లవుతుంది.

ఆర్కిటెక్చర్ విద్యార్థుల సమస్యకు త్వరలో పరిష్కారం : మంత్రి లోకేశ్


మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థులు, చిత్రంలో ఎమ్మెల్యే చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఆర్కిటెక్చర్ విద్యార్థుల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని.. ఎలాంటి ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఐటీ విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ అన్నారు. గురువారం సత్యసాయి జిల్లాలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తాచైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆర్కిటెక్చర్ విద్యార్థులు లోకేశ్‌ను కలిశారు. యూనివర్సిటీలో గుర్తింపు విషయమై తాము ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రికి విన్నవించారు. అందుకు లోకేశ్ సానుకూలంగా స్పందించి చదువు కునే బాధ్యత మీది... సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది అని హామీ ఇచ్చా రు. అన్ని విషయాలను కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌తో చర్చిస్తామని.. విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగనివ్వమని స్పష్టం చేశారు. దీంతో విద్యార్థులు మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన కల్పించాలి

కడప రూరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మధ్యవర్తిత్వంపై కరపత్రాలను పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎల్ఎస్ఏ ఇన్‌చార్జ్ సెక్ర టరీ, సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యూషకుమారి తెలిపారు. గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లా డుతూ ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు మధ్యవర్తిత్వంపై ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలను అందజేస్తున్నారన్నారు. అలాగే కడప ఆర్టీసీ బస్టాండ్, కలెక్టరేట్ కార్యాలయం, రైల్వేస్టేషన్, మున్సిపల్ కార్పొ రేషన్ కార్యాలయం తదితర ప్రాంతాల్లో ఫ్లెక్సీలను, బ్యానర్లను ప్రదర్శించా మని తెలిపారు.

ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండండి : ఎంపీ

పులివెందుల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వైసీపీ కార్యకర్తలందరు ధైర్యంగా ఉండాలని.. ఎటువంటి ఇబ్బందులకు గురిచేసిన ధైర్యాన్ని కోల్పోవద్దని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైఎస్సార్ ఆడిటో రియంలో పులివెందుల నియోజక వర్గస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పడ్డ ప్పటి నుంచి అరాచకపాలన సాగుతోందన్నారు. కానీ ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. అందరికి వైసీపీ అండగా ఉంటుందన్నారు.

పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం


ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న డీఎస్పీ భావన

ప్రొద్దుటూరు, జూలై 10 (ఆంధ్ర జ్యోతి): స్థానిక గాంధీరోడ్డులో హోలిస్టిక్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గురువారం పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాన్ని డీఎస్పీ భావన ప్రారంభించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో నిత్యం ఒత్తిళ్ల కారణంగా రకరకాల జబ్బులు బారిన పడుతుంటారని.. తరుచూ బాడీ చెకప్ చేయించుకుంటే ఆరోగ్యం సంర క్షించుకోగలరన్నారు. కాగా, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు డివిజన్‌లకు చెందిన పోలీసు సిబ్బంది ఉచితంగా జనరల్‌బాడీ హెల్త్‌చెకప్‌తోపాటు డయాబెటిక్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, లిపిడ్‌ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్ కార్డియాక్ ప్రొఫైల్‌కు సంబంధించి స్పెషలిస్టుల పర్యవేక్షణలో వైద్యపరీక్షలు నిర్వహిస్తార తెలిపారు.

స్థానికేతర వర్గీకరణతో విద్యార్థులకు తీవ్రనష్టం

కడప ఎడ్యుకేషన్, జూలై 10 (ఆంధ్రజ్యోత): ఉన్నత విద్యా ప్రవేశ పరీక్షల్లో స్థానికేతర వర్గీకరణ వల్ల విద్యార్థులకు తీవ్రనష్టం వాటిల్లుతోందని ఉపా ధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివా సులరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక రాష్ట్రంలో చదువుకునే విద్యార్థులను కేవలం వారి నివాస ప్రాతిపదికన వర్గీకరించడం వల్ల అవకా శాలలలో అసమానతలు ఏర్పడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం ఈ విష యంపై దృష్టిసారించి అడ్మిషన్ల ప్రక్రియలో స్థానికేతర విద్యార్థులకు నష్టం కలుగకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం

- కాలిపోయిన వస్తువులు, నగదు


కాలి బూడిదైన వస్తువులు

ఎర్రగుంట్ల, జూలై 10 (ఆంధ్ర జ్యోతి): మండల పరిధిలోని చిలమకూరులో గురువారం మధ్యాహ్నం ఓ ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లోని వస్తువులు, నగదు కాలి బూడిదయ్యాయి. బాధితుల వివరాల మేరకు.. చిలమకూరుకు చెందిన తలారి చలమయ్య ఇంటిలో ఎవరూ లేని సమ యంలో గురువారం మధ్యాహ్నం 12గంటల సమయంలో షార్టు సర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో ఇంట్లోని వంటసామగ్రితో పాటు, వస్తువులు, రూ.30వేలు నగదు మంటల్లో కాలిపోయినట్లు వాపోయారు. అధికారులు తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

రైలుకింద పడి హమాలీ ఆత్మహత్య



ఎర్రగుంట్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ సమీపంలో గురువారం రైలుకింద పడి అవుల క్రిష్ణయ్య (64) అనే హమాలీ ఆత్మ హ్యత చేసుకున్నాడు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని టౌన్ బ్యాంకు వెనుక వైపు నివాసం ఉంటున్న క్రిష్ణయ్యకు గత కొంత కాలంగా ఆరోగ్యం సరిగా లేదు. గురువారం గూడ్సు రైలుకింద పడి ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డా డు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు.

మహిళ అదృశ్యం



కడప క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కడప నగరం ప్రకాశ్‌నగర్ చెందిన సురభి లక్ష్మీ దేవి అనే వివాహిత కనిపించడం లేదని ఆమె భర్త సురభి నాగ ప్రసాద్ చిన్నచౌకు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. సురభి లక్ష్మీదేవి నగరంలోని మాంగళ్య షాపింగ్‌మాల్‌లో పనిచేస్తోంది. 8వ తేదీ మధ్యాహ్నం సుమారు 12.40కి తన తల్లి ఊరైన లక్కి రెడ్డిపల్లె మండలం కస్తూరిరాజుపల్లె వద్ద గల మాదిగపల్లె పోయి వస్తానని చెప్పి వెళ్లింది. అయితే అక్కడకు ఫోను చేయగా రాలేదని తెలిసింది. బంధు వుల ఇళ్లల్లో విచారించగా ఆచూకీ తెలియలేదు. ఈ మేరకు గురువారం ఆమె భర్త చిన్నచౌకు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి




కడప క్రైం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రైల్వేస్టేషన్ పార్కింగ్ స్థలం వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు కడప వన్‌టౌన్ ఎస్‌ఐ అమర్ నాథ రెడ్డి తెలిపారు. ఎస్‌ఐ వివరాల మేరకు మృతి చెంది న వ్యక్తి వయస్సు 45 నుంచి 48 వరకు ఉంటుందన్నారు. రెండు రోజులుగా రైల్వేస్టేషన్ సమీపంలోని పార్కింగ్ స్థలం వద్ద ఉంటున్నాడని, అయితే అతిగా మద్యం తాగడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లి మృతి చెందిఽట్లు తెలిపారు. మృతుడి పూర్తి వివరాలకు 9121100510కు ఫోనుచేసి మరింత సమాచారం తెలుసుకోవ చ్చని కోరారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

చక్రాయపేట,జూలై 10 (ఆంధ్రజ్యోతి): గండి వీరాంజనేయస్వామి దేవస్థానం సమీపంలో గురువారం వేరుశనగ చెత్తను ట్రాక్టర్ తీసుకొస్తుండగా విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో స్తంభం విరిగిపడి వేరుశనగ చెత్తపై తీగలు పడ్డాయి. ఆ సమయంలో కరెంటులేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ట్రాక్టర్ డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు.

ఆరోగ్య కేంద్రానికి మెడిసిన్ తెప్పించాలి


రిజిస్ట్రార్‌కు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘం ప్రతినిధులు

కడప ఎడ్యుకేషన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): వైవీయూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంటనే మెడిసిన్ అందుబాటులోకి తీసుకురావాలని టీఎన్ఎస్ఎఫ్ వైవీయూ ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం వైవీయూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. హెల్త్ సెంటర్‌లో గత కొంతకాలంగా మందులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణం మెడిసిన్ తీసుకురావాలని నినాదాలు చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనవాసులు, హెల్త్ సెంటర్ వద్దకు చేరుకోగా.. విద్యార్థులు వారికి వనతి పత్రం సమర్పిచారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ వైవీయూ అధ్యక్షుడు భరత్‌సింహా, నాయకులు కిషోర్, గంగన్న, రంజిత్, గౌస్, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నమయ్య కాలిబాటలో భక్తులను అడ్డుకున్న పోలీసులు

- అడవి నుంచి కుక్కలదొడ్డి ప్రధాన దారికి తరలింపు


అన్నమయ్య కాలిబాటలో వెళుతున్న భక్తులను వెనక్కు పంపిస్తున్న ఏఎస్పీ రామ్‌నాథ్‌హెగ్డే

రైల్వేకోడూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య కాలిబాటలో గురువారం తిరుమలకు వెళుతున్న భక్తులను అటవీ శాఖ, పోలీసు అధికారులు అడ్డుకున్నారు. చాలా మంది అడవిలో ఉండడంతో రాజంపేట ఏఎస్పీ మనోజ్‌రామ్‌నాథ్‌హెగ్డే, జిల్లా అటవీశాఖ అధికారి జగన్నాథ్‌సింగ్, రైల్వేకోడూరు సీఐలు హేమసుదరరావు, వెంకటేశ్వర్లు, రైల్వేకోడూరు రేంజర్ శ్యాంసుందర్, బాలపల్లె డీఆర్‌వో బాలచంద్రుడు తదితర సిబ్బంది సమాచారం అందుకుని హుటాహుటిన అడవిలోకి వెళ్లి భక్తులను అక్కడి నుంచి కుక్కలదొడ్డి ప్రధాన దారికి పంపించారు. అనంతరం రోడ్డు మార్గం గుండా తిరుమలకు వెళ్లారు. వివరాలిలా ఉన్నాయి. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెద్దచెప్పలి తదితర ప్రాంతాల నుంచి ఆదివారం తిరుమల పాదయాత్ర ను ప్రభాకర్‌రెడ్డి అనే భక్తుడు సుమారు 900 మందితో ప్రారంభించారు. పాదయాత్ర గురువారం ఉదయానికి కుక్కలదొడ్డికి చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటూ అడవిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. ఏనుగులు ఉన్నాయని హెచ్చరించి వెనక్కి పంపించారు. కాగా కొందరు అధికారుల కళ్లుగప్పి వెళుతున్న భక్తులను కూడా కుక్కలదొడ్డి ప్రధాన దారి వద్దకు తరలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శెట్టిగుంట, కుక్కలదొడ్డి, రేణిగుంట మండలంలోని మామండూరు నుంచి తిరుమలకు అటవీ మార్గంలో ప్రస్తుతం 65 ఏనుగులు సంచరిస్తున్నాయని తెలిపారు. కొన్ని రోజులుగా పిల్లలతో ఉన్న ఏనుగుల మంద తరచుగా సంచరిస్తున్నట్లు తెలిపారు. దీంతో కుక్కలదొడ్డి నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళ్లడం శ్రేయస్కరం కాదన్నారు.

తిరుమల కాలిబాటకు ప్రవేశం రద్దు : సబ్‌కలెక్టర్

రాజంపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లోని రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట, కుక్కలదొడ్డి మార్గంలో ఏనుగుల సంచారం ఉన్నందున ఈ ప్రాంతంలో తిరుమలకు వెళ్లే భక్తులకు పాదయాత్రను రద్దు చేస్తున్నట్లు రాజంపేట సబ్‌కలెక్టర్ నిదియాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని రోజులుగా పిల్లలతో ఏనుగుల మంద తిరుగుతోందన్నారు. ఈ ఏనుగుల మంద స్వరూపం చాలా భీకరంగా ఉంటుందని, ఇవి దాడులకు పాల్పడి ప్రాణహాని చేసే అవకాశం ఉందని, ఈ మార్గంలో ఎవరూ వెళ్లడానికి వీలులేదన్నారు. ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా కుక్కలదొడ్డి నుంచి తిరుమల వెళ్లే కాలిబాటలో పాదయ్రాతను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా భద్రత దృష్ట్యా ఏనుగుల దాడి నుంచి ప్రజలను రక్షించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కావున భక్తులు సహకరించి ఈ మార్గంలో వెళ్లకుండా ఇతర మార్గాల్లో తిరుమలకు వెళ్లాలని తెలిపారు.

ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

- కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సంఘం సంపూర్ణ సహకారం
- రిటైర్డ్ జిల్లా కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి



ఉత్తమ విద్యార్థులను గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లతో సత్కరించిన పూర్వ విద్యార్థి, రిటైర్డ్ కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కడప ఎడ్యుకేషన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సంఘం ఇతోధికంగా కృషి చేస్తుందని రిటైర్డ్ కృష్ణా జిల్లా కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం కడప నగరం ప్రభుత్వ పురుషుల కళాశాల వ్యవస్థాపక దినోత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు. కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు కలిసి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సహ కారంతో చేసిన ఈ కార్యక్రమంలో 2024-25 విద్యా సంవత్సరం లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థినీ, విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. అలాగే కళాశాలలో పనిచేసిన పూర్వ గురువులను ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బంగారుపతకాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులు ఆచార్య పుత్తా రాజశేఖరరెడ్డి, డాక్టర్ ఎంసీ వెంకటసుబ్బయ్య, టీవీ సుబ్బారెడ్డి, సీపీడీసీ సభ్యులు చిన్నపరెడ్డి హాజరై ప్రసగించారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి డాక్టర్ శివరామ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కడప, అనంతపురం మ్యాచ్ డ్రా

- కర్నూలుపై చిత్తూరు జట్టు ఘన విజయం

కడప స్పోర్ట్స్, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్ 19 మెన్స్ మల్టీ డే (మూడు రోజుల) క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా గురువారం రెండు వేర్వేరు జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో కడప, అనంతపురం జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. అలాగే కర్నూలు, చిత్తూరు జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్ లో చిత్తూరు జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

కేవోఆర్‌ఎం మైదానంలో...

కడప నగర శివారు ప్రాంతం కేవోఆర్‌ఎం మైదానంలో కడప, అనంతపురం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేపట్టిన కడప జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 93.2 ఓవర్లలో 495 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తదుపరి బ్యాటింగ్ దిగిన అనంతపురం జట్టు 67 ఓవర్లలో 250 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. దీంతో కడప జట్టుకు 245 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన కడప జట్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి 107 ఓవర్లలో 9 వికెట్లను కోల్పోయి 455 పరుగులు చేసింది. ఇందులో రోహిత్ వర్మ 133, ఆర్జిత్‌రెడ్డి 111 పరుగులు చేసి నాటౌట్‌గా క్రీజ్‌లో నిలిచారు. దీంతో నిర్వాహకులు మ్యాచ్ డ్రాగా ముగిసినట్లు వెల్లడించారు.

ఏసీఏ మైదానంలో

నగర రిమ్స్ సమీప వైఎస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ మైదానంలో చిత్తూరు-కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదట కర్నూలు జట్టు బ్యాటింగ్ చేపట్టి తన మొదటి ఇన్సింగ్స్‌లో 77.4 ఓవర్లలో 282 పరుగులకు ఆలౌట్ కాగా, తదుపరి బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు 63.4 ఓవర్లలో 251 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దీంతో కర్నూలు జట్టుకు 31 పరుగుల ఆధిక్యత లభించింది. అనంతరం రెండోరోజు కర్నూలు జట్టు 71.2 ఓవర్లలో 272 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో మొత్తం రెండు ఇన్నింగ్స్‌లకు కలిపి 303 పరుగులు ఆధిక్యత సాధించింది. ఇందులో హృదయ్ 85, విఖ్యాత్ 85 పరుగులు చేశారు. అనంతరం మూడోరోజు గురువారం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన చిత్తూరు జట్టు 42.2 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయానికి అవసరమైన 304 పరుగులు సాధించి జయకేతనం ఎగురవేశారు. ఇందులో లోహిత్ లక్ష్మీనారాయణ 138 పరుగులు సాధించారు. దీంతో చిత్తూరు జట్టు 7 వికెట్ల తేడాతో విజయభేరి మోగించింది.



రోహిత్ వర్మ, అర్జిత్‌రెడ్డి, లోహిత్ లక్ష్మీనారాయణ

తల్లిదండ్రులే పునాదులు

● విద్యార్థుల భవిష్యత్తుకు వారిదే ముఖ్య పాత్ర : జేసీ ● ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి : ఎమ్మెల్యే ● ఘనంగా మెగా పీటీఎం




తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న జేసీ అదితిసింగ్.. ఎమ్మెల్యే ఆర్.మాధవి




పులివెందులలో మాట్లాడుతున్న బీటెక్ రవి.. కడపలో గోవర్ధన్‌రెడ్డికి స్వాగతం

కడప ఎడ్యుకేషన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులే పునాదులు అని, వారిదే ముఖ్యపాత్ర అని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్నారు. గురువారం కడప నగరపాలక ఉన్నత పాఠశాల(మెయిన్)లో నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్స్ సమావేశానికి జేసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసమే ప్రభుత్వం పని చేస్తుందని, విద్యార్థుల భద్రతకు పాఠశాల ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రుల బాధ్యత కూడా చాలా అవసరమన్నారు. అనంతరం ఆ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించిన పూర్వ విద్యార్థుల అనుభవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పంచుకున్నారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : ఎమ్మెల్యే

ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆర్.మాధవి అన్నారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే విద్యా వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తోందన్నారు. అనంతరం కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్డీవో జాన్ ఇర్విన్, కేఎంసీ కమిషనర్ మనోజ్‌రెడ్డి, కార్పొరేటర్ సూర్యనారాయణ, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు. అలాగే నగరంలోని దేవుని కడప మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

పులివెందులలో పండుగ వాతావరణం

పులివెందుల, జూలై 10(ఆంధ్రజ్యోతి): మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం)తో పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. గురువారం పులివెందుల పట్టణంలోని గాడిచర్ల వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమానికి బీటెక్ రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మెగా పీటీఎం కార్యక్రమం విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 రామానాయుడు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల, జూలై 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన వేములలోని జడ్పీ హైస్కూల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి హాజరై మాట్లాడారు. వేముల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, బెస్తవారిపల్లె డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు యూసీఐఎల్ సంస్థ దుప్పట్లు, జూట్‌బ్యాగ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూసీఐఎల్ జనరల్ మేనేజర్ ఆర్‌కే మిశ్రా, ప్రిన్సిపాల్ శారదమ్మ, డీజీఎం కిషోర్ భగత్, ఉపాధ్యాయులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె, జూలై 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి మార్గంలో పయనించాలని సంగమేశ్వర విద్యాసంస్థల కరస్పాండెంట్ వీవీ సుబ్బానాయుడు అన్నారు. గురువారం స్థానిక సంగమేశ్వర ఉన్నతపాఠశాలలో పీటీఎం కార్యక్రమం జరిగింది. అనంతరం ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుభాషిణి, ఉపాధ్యాయులు రమేష్, బ్రహ్మానందరెడ్డి, వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రభుకుమార్, లక్ష్మిశైలజ పాల్గొన్నారు.



విద్యార్థికి బహుమతి అందిస్తున్న వీవీ సుబ్బానాయుడు

నేటి నుంచి పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు

కడప ఎడ్యుకేషన్, జూలై 10(ఆంధ్రజ్యోతి): యోగివేమన విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంపీఈఏడీ, ఎంసీఏ రెండో సెమిస్టర్ విద్యార్థులకు శుక్రవారం నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 11, 14, 16, 18, 21, 23 తేదీలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం : ఎమ్మెల్యే

సీకేదిన్నె, జూలై 10(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం నాగిరెడ్డిపల్లె గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లెపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని, అధిక మెజార్టీ ఇచ్చిన ఈ గ్రామాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్తానన్నారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాల వారికి నెలకు రూ.1500 త్వరలో అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, తహసీల్దారు నాగేశ్వరరావు, ఎంపీడీవో కుళాయిబాబు, టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి, మోహన్‌బాబు, వీరకుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దామోదర్, జగన్, రెడ్డిప్రసాద్, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్లు విద్యుత్ చార్జీలు పెంచం : బీటెక్ రవి

పులివెందుల, జూలై 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఐదేళ్ల పాటు విద్యుత్ చార్జీలు పెంచదని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని ప్రశాంతినగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఇచ్చిన సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని అమలు చేశామని, మరికొన్ని త్వరలోనే అమలు చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో వీధిలైట్లు, తాగునీరు, డ్రైనేజీ తదితర సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు, పక్కాగృహాలు కావాలని కొందరు ఆయన దృష్టికి తీసుకెళ్లగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హజ్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ మహబూబ్ బాష, టీడీపీ నేతలు నందిపల్లె రామగంగిరెడ్డి, లాయర్ రామకృష్ణారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు చేపట్టాలి

సీకేదిన్నె, జూలై 10(ఆంధ్రజ్యోతి): సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి దివాకర్‌రెడ్డి తెలిపారు. ఊటుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 15 రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణను హైదరాబాదుకు చెందిన మేనేజ్ సంస్థ, గుంటూరుకు చెందిన సమేటి సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకాలు విలువ తెలిసినప్పుడే వ్యవసాయంలో ఎరువుల వాడకం కచ్చితంగా చేపట్టడం జరుగుతుందన్నారు. కృషి విజ్ఞానకేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త శిల్పకళ మాట్లాడుతూ ఈ శిక్షణ సహకార సంఘాలు మరింత బలోపేతం అవడానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మహేశ్వరి, సురేష్‌కుమార్‌రెడ్డి, మానస, గిరీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలతో భవిష్యత్తు అంధకారం

కడప క్రైం, జూలై 10(ఆంధ్రజ్యోతి): కొందరు మత్తుకు అలవాటుపడి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని నాశనం చేసుకుంటున్నారని ఏడీ డిసేబులిటీ క్రిష్ణకిశోర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాషా అన్నారు. గురువారం నషా ముక్త్‌భారత్ అభియాన్‌లో భాగంగా ఈగల్‌టీం ఆధ్వర్యంలో నగరంలోని కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి డబ్బుల కోసం నేరాలు, హత్యలకు సైతం పాల్పడుతూ మంచి భవిష్యత్తు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే లేదా వినియోగించే వారి వివరాలను పోలీసుశాఖకు అందించాలని, యువత బంగారు భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం డిగ్రీ విద్యార్థినులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

యోగా గురువుకి ఘన సన్మానం



అయ్యవారురెడ్డిని సన్మానిస్తున్న శిష్యబృందం

కడప ఎర్రముక్కపల్లె, జూలై 10(ఆంధ్రజ్యోతి): యోగా గురువు పాలెంపల్లె అయ్యవారురెడ్డిని ఆయన శిష్యులు ఘనంగా సన్మానించారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువారం స్థానిక యాదాల్ల రంగమ్మ బాలికోన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యవారురెడ్డి మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. ప్రశాంతంగా ఉండాలంటే యోగాతోనే సాధ్యమన్నారు. అనంతరం యోగా మిత్రులకు పండ్లు పంపిణీ చేశారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

వేంపల్లె, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్ల తరబడి ప్రమాదాల మధ్య పని చేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ అనుబంధ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. వేంపల్లెలో గురువారం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చించారు. అలాగే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 25ఏళ్లుగా పనిచేస్తున్నారని, తెలంగాణ తరహాలో రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలు ఇవ్వాలని, కోటి రూపాయల ప్రమాద బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పులివెందుల డివిజన్ కార్యదర్శి సురేంద్రనాథరెడ్డి, గోపాల్‌రెడ్డి, కొండారెడ్డి, జనార్దన్‌రెడ్డి, భాస్కర్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఇరువురిపై కేసు నమోదు

కడపక్రైం, జూలై 10(ఆంధ్రజ్యోతి): కడప నగరం బిస్మిల్లానగర్‌లో గురువారం తెల్లవారుజామున స్కూటీకి నిప్పంటించిన కేసులో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... బిస్మిల్లానగర్‌కు చెందిన గులాబ్‌జాన్, అర్ధరాత్రి సమయంలో ఇష్టానుసారంగా అల్లరిచిల్లరిగా తిరుగుతున్న అదే ప్రాంతానికి చెందిన షేక్ షమీన్ అలియాస్ మొరటోడు, మహ్మద్ అలీలను మందలించాడు. దీనిపై కక్ష పెంచుకున్న ఇరువురు గులాబ్‌జాన్ స్కూటీకి గురువారం నిప్పంటించడంతో కాలిబూడిదైంది. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదు చేయడంతో ఇరువురిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైభవంగా బ్రహ్మయజ్ఞ యాగం

కడప కల్చరల్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక విజయదుర్గాదేవి ఆలయంలో గురువారం మహాపూర్ణాహుతితో బ్రహ్మయజ్ఞం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞ కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏడాది జ్యేష్ట విదియ నుండి ఆషాడ పౌర్ణమి వరకు భక్తులు అమ్మవారికి మాలాధారణ చేస్తారు. వారంతా ఇరుముడులు సమర్పించి దీక్షావిరమణ చేస్తారు. అందులో భాగంగా అమ్మవారికి పుణ్యనది జలాలతో నింపిన 27 ప్రత్యేక కలశాలతో అభిషేకం నిర్వహించారు. 108 మంది ముత్తయిదువులతో 108 దీపాతో అమ్మవారికి అష్టోత్తర దీపాలంకార సేవ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పల్లకీ ఉత్సవం చేశారు.



బ్రహ్మయజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం



కలశాలు తీసుకువస్తున్న దుర్గాప్రసాద్, మల్లికార్జున రావు

Before the Honourable Deputy Registrar of Chits (O/o District Registar), At Kadapa
Dispute No. DRK/CF No.98/2024
Between
M/s. Shriram Raghavendra Chits Pvt. Ltd., Kadapa Branch ... Disputant
Vs
K. Sivakrishna and Others ... Opponents
Opponent No. OP1, OP3, OP4 కు నోటీసు

Opponent No.1 : Mr. Koneru Siva Krishna S/o Koneru Harinatha Babu aged about 33 years, is doing Onion Merchant, Mundy Bazar, Kadapa, YSR District and is Residing at H.No. 17/458, Upstairs, Sathu Chenganna Street, Kadapa, YSR District, Andhra Pradesh
Opponent No.3 : Mr. Mummadi Venkateswara Raghu Mohan S/o Mummadi Venkateswara Vijay Kumar aged about 34 years, is working CG Peon, General Admin, Department of Gunthakal Railway Station, South Central Railway, Gunthakal Division, Gunthakal, Ananthapur District and is Resding at H.No. 17/441, Sathu Chenganna Street, kadapa, YSR District, Andhra Pradesh.
Opponent No.4 : Mr. Sure Venkata Siva S/o Sure Subbarayudu aged about 34 years, is doing Vegetable Merchant, Mundy Bazaar, Kadapa, YSR District, and is Residing at H.No. 31/74-2, Devuni Kadapa, Kadapa, YSR District, Andhra Pradesh

డిస్పూటెంట్ డిస్పూట్ బాకీమొత్తం **రూ. 98,872/-లు** రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్పూట్ అపోనెంటు **OP1, OP3, OP4** అయిన మీరు **30/07/2025వ తేదిన** హాజరుటకుగాను వాయిదా వున్నది. పైదినము 11.00గం.లకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o. ది డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, బుద్ధ టౌన్‌షిప్‌దగ్గర, కడపవారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of)
The Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator.
Dist. Registrar and Stamps Department,
Near Budda Township, Kadapa

Before the Honourable Deputy Registrar of Chits (O/o District Registar), At Kadapa
Dispute No. DRK/CF No.104/2024
Between
M/s. Shriram Raghavendra Chits Pvt. Ltd., Kadapa Branch ... Disputant
Vs
S. Babaiah and Others ... Opponents
Opponent No. OP1, OP3, OP4 కు నోటీసు

Opponent No.1 : Mr. Sritala Babaiah S/o Saritala Siddaiah aged about 34 years, is working as Workmen, Miner/Helper-B, Unit Code/ Dept. No. 16/20, Uranium Company Limited, Vemula, YSR Dist. and is Residing at H.No. 3/69, Thummalapalli, Mabuchinthalapalli, Vemula Mandal, YSR District, Andhra Pradesh.
Opponent No.3 : Mr. Saritala Kullayappa S/o Saritala Pedda Rosanna aged about 48 years, is working as Workmen, Miner/Helper-B, Unit Code/ Dept. No. 16/20, Uranium Company Limited, Vemula, YSR Dist. and is Residing at H.No. 3/69, Thummalapalli, Mabuchinthalapalli, Vemula Mandal, YSR District, Andhra Pradesh.
Opponent No.4 : Mr. Saritala Mahammad Khan S/o Saritala Nadipi Rosanna aged about 57 years, is working as Workmen, Miner/Helper-B, Unit Code/ Dept. No. 16/20, Uranium Company Limited, Vemula, YSR Dist. and is Residing at H.No. 3/69, Thummalapalli, Mabuchinthalapalli, Vemula Mandal, YSR District, Andhra Pradesh.

డిస్పూటెంట్ డిస్పూట్ బాకీమొత్తం **రూ. 5,95,670/-లు** రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్పూట్ అపోనెంటు **OP1, OP3, OP4** అయిన మీరు **30/07/2025వ తేదిన** హాజరుగుటకు గాను వాయిదా వున్నది. పై దినము 11.00 గం.లకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o. ది డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, బుద్ధ టౌన్‌షిప్ దగ్గర, కడప వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of)
The Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator.
Dist. Registrar and Stamps Department,
Near Budda Township, Kadapa

Before the Honourable Deputy Registrar of Chits (O/o District Registar), At Kadapa
Dispute No. DRK/CF No.60/2024
Between
M/s. Shriram Raghavendra Chits Pvt. Ltd., Kadapa Branch ... Disputant
Vs
D. Sudhakar Babu and Others ... Opponents
Opponent No. OP3, OP5, OP6 కు నోటీసు

Opponent No.3 : Mr. Gandham Varaprasada Rao S/o Gandam Jayanandam aged about 52 years, is working as Senior Assistant, Mandal Parishad Development Office, Vontimitta Mandal, Y.S.R. District and is Residing at H.No. 19/7-5-2, Upstairs, IInd Floor, Narayana School Opp. Line, Near Super-K Market, Raja Reddy Street, Kadapa, Y.S.R. District, Andhra Pradesh.
Opponent No.5 : Mr. Konda Surendra Babu S/o Konda Pala Kondaiah aged about 51 years, is working as Trained Graduate Teacher, A.P. Model School and Junior College, Khajipet, Y.S.R. District, Andhra Pradesh and is Residing at H.No. 43/86-2-2, Prakash Nagar, Kadapa, Y.S.R. District, Andhra Pradesh.
Opponent No.6 : Mrs. Dara Vasundara Devi W/o Dara Sudhakar Babu aged about 45 years, is Home Maker and is Residing at H.No. 3/1659-3, Sion Puram, Rajareddy Street, Kadapa, Y.S.R. District, Andhra Pradesh.

డిస్పూటెంట్ డిస్పూట్ బాకీమొత్తం **రూ. 20,45,050/-లు** రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్పూట్ అపోనెంటు **OP3, OP5, OP6** అయిన మీరు **30/07/2025వ తేదిన** హాజరుటకుగాను వాయిదా వున్నది. పై దినము 11.00 గం.లకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o. దిడిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, బుద్ధ టౌన్‌షిప్‌దగ్గర, కడప వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of)
The Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator. Dist. Registrar and Stamps Department, Near Budda Township, Kadapa

---

Before the Honourable Deputy Registrar of Chits (O/o District Registar), At Kadapa
Dispute No. DRK/CF No.97/2024
Between
M/s. Shriram Raghavendra Chits Pvt. Ltd., Kadapa Branch ... Disputant
Vs
G. Naresh Babu and Others ... Opponents
Opponent No. OP2 కు నోటీసు

Opponent No.2 : Mr. Saritala Babaiah S/o Saritala Siddaiah aged about 34 years, is working as Workman, Miner/Helper-B, Veumla, Pulivendula, YSR District and is Residing at H.No. 3/69, M. Thummalapalli, Vemula, YSR District, Andhra Pradesh.

డిస్పూటెంట్ డిస్పూట్ బాకీ మొత్తం **రూ.1,43,072/-లు** రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్పూట్ అపోనెంటు **OP2** అయిన మీరు **30/07/2025వ తేదిన** హాజరుటకు గాను వాయిదా వున్నది. పై దినము 11.00 గం.లకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o. ది డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, బుద్ధ టౌన్‌షిప్ దగ్గర, కడప వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of)
The Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator. Dist. Registrar and Stamps Department, Near Budda Township, Kadapa

---

Before the Honourable Deputy Registrar of Chits (O/o District Registar), At Kadapa
Dispute No. DRK/CF No.96/2023
Between
M/s. Shriram Raghavendra Chits Pvt. Ltd., Kadapa Branch ... Disputant
Vs
M.Sudhakar Reddy and Others ... Opponents
Opponent No. OP1 కు నోటీసు

Opponent No.1 : Mr. Marthala Sudhakar Reddy S/o Marthala Pedda Subba Reddy aged about 44 years, is working as Driver Heavy Vehicle, Central Prison, Kadapa, YSR District and is Residing at Quarters, Central Prison, Ramanjaneyapuam, Tirupati Road, Kadapa YSR DT, A.P.

డిస్పూటెంట్ డిస్పూట్ బాకీ మొత్తం **రూ.8,58,401/-లు** రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్పూట్ అపోనెంటు **OP1** అయిన మీరు **30/07/2025వ తేదిన** హాజరుటకు గాను వాయిదా వున్నది. పై దినము 11.00 గం.లకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o. ది డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, బుద్ధ టౌన్‌షిప్ దగ్గర, కడప వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of)
The Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator. Dist. Registrar and Stamps Department, Near Budda Township, Kadapa

---

Before the Honourable Deputy Registrar of Chits (O/o District Registar), At Kadapa
Dispute No. DRK/CF No.57/2024
Between
M/s. Shriram Raghavendra Chits Pvt. Ltd., Kadapa Branch ... Disputant
Vs
B. Siva Krishna and Others ... Opponents
Opponent No. OP1 కు నోటీసు

Opponent No.1 : Mr. Bandha Siva Krishna S/o Banda Kondaiah aged about 38 years, is working as Medical Officer, Kadapa, Y.S.R. District and is Residing at H.No. 56/14-2, Sastri Nagar, Akkayapalli, Kadapa, YSR District Andhra Pradesh.

డిస్పూటెంట్ డిస్పూట్ బాకీ మొత్తం **రూ.5,33,540/-లు** రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్పూట్ అపోనెంటు **OP1** అయిన మీరు **30/07/2025వ తేదిన** హాజరుటకు గాను వాయిదా వున్నది. పై దినము 11.00 గం.లకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o. ది డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, బుద్ధ టౌన్‌షిప్ దగ్గర, కడప వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of)
The Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator. Dist. Registrar and Stamps Department, Near Budda Township, Kadapa

---

Before the Honourable Deputy Registrar of Chits (O/o District Registar), At Kadapa
Dispute No. DRK/CF No.14/2024
Between
M/s. Shriram Raghavendra Chits Pvt. Ltd., Kadapa Branch ... Disputant
Vs
B. Siva Krishna and Others ... Opponents
Opponent No. OP1 కు నోటీసు

Opponent No.1 : Mr. Bandha Siva Krishna S/o Banda Kondaiah aged about 38 years, is working as Medical Officer, Kadapa, Y.S.R. District and is Residing at H.No. 56/14-2, Sastri Nagar, Akkayapalli, Kadapa, YSR District Andhra Pradesh.

డిస్పూటెంట్ డిస్పూట్ బాకీమొత్తం **రూ.6,33,200/-లు** రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్పూట్ అపోనెంటు **OP1** అయిన మీరు **30/07/2025వ తేదిన** హాజరుటకు గాను వాయిదా వున్నది. పై దినము 11.00 గం.లకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o. ది డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, బుద్ధ టౌన్‌షిప్ దగ్గర, కడప వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of)
The Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator. Dist. Registrar and Stamps Department, Near Budda Township, Kadapa

---

Before the Honourable Deputy Registrar of Chits (O/o District Registar), At Kadapa
Dispute No. DRK/CF No.58/2024
Between
M/s. Shriram Raghavendra Chits Pvt. Ltd., Kadapa Branch ... Disputant
Vs
S. Prasanthi and Others ... Opponents
Opponent No. OP2, OP3, OP5 కు నోటీసు

Opponent No.2 : Mr. Kondapogu Joshpeenamma W/o Sagili Jayanna aged about 60 years, is working as Secondary Grade Teacher, M.P.P. School, Kesapuram, Mydukur Mandal, Y.S.R. District and is Residing at H.No. 5/289-1, Ravindra Nagar, Kadapa, YSR District, Andhra Pradesh
Opponent No.3 : Mr. Kaipu Vijaya Sreenivasulu S/o Kaipu Arlappa aged about 55 years, is working as Pharmacist Grade -II, Government College for Men, Kadapa, Y.S.R. District and is Residing at H.No. 4/1-534-1, Fathima Nagar, Badvel, YSR District, Andhra Pradesh.
Opponent No.5 : Mr. Kandipogu Indravathi D/o Kandipogu Obaiah (W/o Bitti Jayanna Alias Jayaram) aged about 58 years, is a Secondary Grade Teacher, MPP School, Bedusupalli, Atlur Mandal, YSR District, and is Residing at H.No. 3/2033, Sionpuram, Rajareddy Street, Kadapa, YSR District and is Residing at H.No.3/2033, Sionpuram, Rajareddy Street, Kadapa, YSR District, Andhra Pradesh.

డిస్పూటెంట్ డిస్పూట్ బాకీమొత్తం **రూ. 12,79,690/-లు** రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్పూట్ అపోనెంటు **OP2, OP3, OP5** అయిన మీరు **30/07/2025వ తేదిన** హాజరుటకుగాను వాయిదా వున్నది. పై దినము 11.00 గం.లకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o. ది డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, బుద్ధ టౌన్‌షిప్‌దగ్గర, కడప వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.
(By order of)
The Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator.
Dist. Registrar and Stamps Department,
Near Budda Township, Kadapa

శాకాంబరిదేవిగా బాలత్రిపురసుందరీదేవి

జమ్మలమడుగు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవక్షేత్రమైన కన్యతీర్థంలో సుందరేశ్వరస్వామి ఆలయంలో ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారు శాకాంబరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీవారు, అర్చకులు సుమారు 200 కేజీలు ఆకుకూరలు, కాయకూరలు, వివిధ రకాల పండ్లతో అమ్మవారిని అలంకరించారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రొద్దుటూరు టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక హోమస్‌పేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీటీడీ మాజీ పాలక మండలి సభ్యుడు చిప్పగిరి ప్రసాద్ మాట్లాడుతూ ఆదరణ సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలోని 250 మంది విద్యార్థులకు ఉచితంగా పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, నోట్ పుస్తకాలు అందజేయడం అభినందనీయమన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

దువ్వూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నాలుగు రోడ్ల రహదారిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓబన్న (35) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. చీపాడుకు చెందిన ఆయన బైకుపై వెళుతుండగా లారీ ఢీకొన్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. చికిత్సకోసం ప్రొద్దుటూరు, అటు నుంచి కర్నూలుకు తరలించినట్లు ఆయన వివరించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కాశినాయన జూలై10(ఆంధ్రజ్యోతి) ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కడప టీడీపీ ఉపాధ్యక్షుడు బంగారు గుర్విరెడి, మండల తెలుగు యువత అధ్యక్షుడు పి.రవీంద్రారెడ్డి, మండల టీడీపీ నాయకుడు విజయ్‌కు మార్‌రెడ్డి పేర్కొన్నారు. బద్వేల్ టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టీడీపీ సమన్వయకర్త రితేష్‌రెడ్డి ఆదేశాలమేరకు గురువారం అమగంపల్లెలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు రఘురామిరెడి, కమలనాధుడు, రామచంద్రయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ

- తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమ్మేళనంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ
- పండుగ వాతావరణంలో పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు



ఎర్రగుంట్లలో విద్యార్థులకు మొక్కలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆది



మైలవరం సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సాయిశ్రీ



పొద్దుటురులో మాట్లాడుతున్న ఉప విద్యాశాఖాధికారిణి



దువ్వూరు సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ హిదయతుల్లా

జమ్మలమడుగు/ఎర్రగుంట్ల/ మైలవరం, జూలై 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రిన్సిపాల్ ప్రణీత కస్తూర్బాగాంధీ పాఠశాలలో నీటి సమస్య ఉందని తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే పరిష్కరించేందుకు వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హాజరైన టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలతోపాటు వసతి గృహాలకు మంచి సౌకర్యాలుకల్పించామని, విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సైదున్నీసా, ఎంఈవో చంద్రశేఖర్‌రావు, కూటమి నాయకులు గోనా పురుషోత్తంరెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ నాగేశ్వరి, పొన్నతోట శ్రీను, గౌస్ అహమ్మద్, శివారెడ్డి, ప్రదీప్‌శ్రీను, ఉపాధ్యాయులు గురుకుమార్‌ఉన్నారు.కాగా మైలవరం మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా దొమ్మరనంద్యాల ఉన్నత పాఠశాలలో ఆర్డీవో సాయిశ్రీ పాల్గొని ప్రసంగించారు. మైలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తహసీల్దారు లక్ష్మీనారాయణ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహకం ఎంతో అవసరమన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి, ఎంఈవో చిట్టిబాబు, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, మైలవరం కళాశాల ప్రిన్సిపాల్, హైస్కూలు హెచ్ఎం నరసమ్మ, ప్రభావతమ్మ, ఉపాధ్యాయులు మధుసూదన్‌రావు, రామలక్షుమ్మ, జయలక్ష్మి, విష్ణు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు. ఎర్రగుంట్ల బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల, విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన టీడీపీ ఇన్‌చార్జి సి.భూపేస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలు అందజేసి వాటిని పెంచాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి తల్లిదండ్రులపై ఉందన్నారు. భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలుంటే అందరికి తల్లికి వందనం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కిరణ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి మధుసూధన్‌రెడ్డి, తహసీల్దార్ శోభన్‌బాబు, ఎంపీడీవో వెంకటరమణ, కమిషనర్ శేషఫణి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచి రవిప్రసాద్‌రెడ్డి, హెచ్ఎం. రామాంజనేయరెడ్డి, విద్యాకమిటీ ఛైర్మన్ ముస్మిన్ వల్లి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డిలు మధ్యాహ్నం భోజనం చేశారు. జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది, భూపేష్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ త్రివిక్రమరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

ప్రొద్దుటూరు టౌన్, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పేరెంట్స్ మీటింగ్ ఆత్మీయ సమావేశం పాఠశాలల్లో పండుగలా సాగింది. మండలంలోని 110 ప్రభుత్వ పాఠశాలలు, 125 ప్రైవేటు పాఠశాలలతోపాటు రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రైవేటు జూనియర్ కళాశాలలో పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు కబడ్డీ, టగ్‌ఆఫ్ వార్, ఖోఖో, మ్యూజికల్ ఛైర్స్, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. వైవీఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూలులో జరిగిన సమావేశానికి డిప్యూటీ డీఈవో యు.మీనాక్షి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులను క్రమం తప్పకుండా బడికి పంపాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దువ్వూరులో: పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఎంత కీలకమో తల్లిదండ్రులది అంతే పాత్ర ఉంటుందని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ దువ్వూరు మండల స్పెషల్ ఆఫీసర్ హిదయతుల్లా పేర్కొన్నారు. దువ్వూరులోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో గురువారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ జయచంద్రారెడ్డి, పుల్లారెడ్డిపేట సర్పంచ్ వీరమ్మ, ఎంపీటీసీ ఓబుళమ్మ, ఎంఈవో భాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బద్వేలులో: పట్టణంలోని బద్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మ్యూజికల్ ఛైర్, లెమన్ స్పూన్ వంటి ఆటల పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు ఉదయభాస్కర్‌రాజు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ పద్మావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డి, సెక్రటరీ భారతి ,స్కౌట్ మాస్టర్ శివ ప్రసాద్, రామచంద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కాశినాయనలో: మండల వ్యాప్తంగా గురువారం ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మెగా పేరెన్స్ డే కార్యక్రమం పండుగ వాతావరణం మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లి దండ్రులకు తాడు లాగడం, మ్యూజికల్ ఛైర్స్ పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు మొక్కలు నాటించారు. పిట్టిగుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు సత్యనారాయణ, విద్యాకమిటీ ఛైర్మన్ లక్ష్మీ, సర్పంచ్ వెంకటక్రిష్టారెడ్డి, గంగనపల్లె ఆర్సీఎం పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు జోజయ్య, నర్సాపురం ఏపీ మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయులు. విద్యార్థులు వారి తల్లి దండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠంలో:మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా పాఠశాలల్లో పండుగ వాతావరణంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, బి.మఠం మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, యువ నాయకుడు కాణాల మల్లికార్జునరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే రేకలకుంట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు నడిచేందుకు సరైన రోడ్లు లేవని ఉపాధ్యాయులు కోరగా, వెంటనే పాఠశాల ఆవరణలో 50 మీటర్ల మేరకు చిప్స్ తోలించారు.

చాపాడులో: చాపాడు, లక్ష్మీపేట, చియ్యపాడు, నరహరిపురం, నక్కలదిన్నె, ఇతర అన్ని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. డీఎంహెచ్‌వో నాగరాజు, తహసీల్దారు రమాకుమారి, స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, హెడ్మాస్టర్లు నరసింహశాస్త్రి , వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అక్బర్‌సలీం, వీరశేఖర్‌రెడ్డి, నారపురెడ్డి, నరసింహారెడ్డి, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో : స్థానికంగా విద్యాసదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. గురువారం పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఆత్మీయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యాప్రమాణాలపై చర్చించడంతో పాటు విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే స్థానిక ఓఎల్ఎఫ్ ఉన్నత పాఠశాలలో మహత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టుడైరెక్టరు ఆదిశేషారెడ్డి పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులకు మొక్కలను పంపిణీ చేశారు. పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. అలాగే పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మెగా పేరెంట్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకబృందం ఎంపీటీసీ కల్వకూరి రమణ, రమేశ్, పుల్లప్పనాయుడు, ఎంఈవోలు ఫణిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు రూరల్‌లో: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏపీ రవీంద్ర అన్నారు. మైదుకూరు మున్సిపాలిటీ, మండలంలోని ప్రభుత్వ, పాఠశాలు, కళాశాలలు,గురుకుల పాఠశాలల్లో ఆత్మీయ సమావేశం ఘనంగా జరుపుకొన్నారు.ఈ సమావేశంలో విద్యార్థుల చదువులు, తదితర అంశాలపై చర్చించారు.

కొండాపురంలో : మండలంలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని గురువారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేడుకగా నిర్వహించారు. తల్లిదండ్రులు పలు పాఠశాలల్లో తమ పిల్లల సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 1131 మొక్కలు నాటినట్లు , విద్యార్థుల ప్రొగ్రెస్ ను నిర్ధారించడానికి హోలిస్టిక్ కార్డులు పంపిణీ చేసినట్లు ఏంఈవో రామయ్య తెలిపారు.

రాజుపాలెంలో : ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంగా విద్యార్థి భవిష్యత్‌కు నిర్ణయం తీసుకుంటేవారికి మంచి విద్యనందించుకోవచ్చని హెడ్మాస్టరు రేణుక అన్నారు. గురువారం మెగా పేరెంట్స్‌టీచర్స్ మీట్ రాష్ట ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని టంగుటూరు జడ్పీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో స్కూలు కమిటీ ఛైర్మన్లు తల్లిదండ్రులు హెచ్ఎంలు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రాన్ని గట్టెక్కిస్తుంది

ప్రొద్దుటూరు, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : చంద్ర బాబు నాయకత్వమే రాష్ట్ర పరిస్థితిని గట్టెక్కిస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక 37 వ వార్డు శ్రీరాంనగర్‌లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని ఇంటింటికి కరపత్రాలతో ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్ పథకా లను అమలు చేస్తున్నారన్నారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి మాజీ అధ్యక్షుడు వెంక టేశ్వర్లు, మాజీ కౌన్సి లర్ బాలుడు, ఓబులేసు, రఘు శివకళ్యాణి భాస్కర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలి

ముద్దనూరు జూలై10(ఆంధ్రజ్యోతి):గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో రాధాకృష్ణవేణి సూచించారు. స్థానిక మండల పరిషత్ సభాభవనంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు , అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణే లక్ష్యం

ఖాజీపేట, జూలై 10 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణే ధ్యేయంతో స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పత్తూరు బైపాస్ పక్కన అప్రోచ్ రోడ్డును ప్రారంభించినట్లు టీడీపీ మండలాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి అన్నారు. సీతానగరం, కూనవారిపల్లె, నాగపట్నం మహిళలు ప్రమాదాలకు గురికాకుండా చూడాలని విన్నవించడంతో పనులకు శ్రీకారం చుట్టామన్నారు.

కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి

జమ్మలమడుగు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): కక్షిదారులు వారివారి కేసులకు సంబందించిన సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్‌జడ్జి ఎస్.భార్గవి సూచించారు. జమ్మలమడుగులో గురువారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ నిర్వహించిన మధ్యవర్తిత్వం కోసం జాతీయ అవగాహన కార్యక్రమం సంద ర్భంగా జడ్జి మాట్లాడుతూ మధ్య వర్తిత్వం అనేది న్యాయశాఖలో ఒక శాంతియుత పరిష్కార మార్గమన్నారు. బార్ అసోసియేషన్ సెక్రటరి మురళీధర్‌రెడ్డి, న్యాయవాదులు జంబాపురం మహేశ్వరి, జ్యోతి, పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంజనీరింగ్ కార్మికుల దీక్షలు

ప్రొద్దుటూరు , జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు రూ.26 వేల జీతం పెంచాలంటూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రిలేదీక్షలు కొనసాగిస్తున్నారు. గురువారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ క్యాబినెట్ మీటింగ్‌లో మున్సిపల్ కార్మికుల జీతాల పెంపుపై చర్చించినిర్ణయం తీసుకుంటామని చెప్పి మాట తప్పారన్నారు. ప్రభుత్వం జీతాల విషయం స్పష్టమైన ప్రకటన చేసే వరకు ఉద్యమం ఆగదని సమ్మెకు సైతం వెనకాడమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సాల్మన్, విజయకుమార్, గంగాధర్‌రెడ్డి వెంకటేష్ శివ, ఓబులమ్మ పద్మ సృజన తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించకుంటే నిరాహారదీక్ష

పోరుమామిళ్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రంగసముద్రం చెరువులో ఆక్రమణలు తొలగించకపోతే కమిటీ సభ్యులతో కలిసి నిరాహారదీక్ష చేస్తామని చెరువు నీటి సంఘం ఛైర్మన్ చెరుకూరి చెన్నరాయుడు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సర్వే నెం.226, 227, 228, 816, 1194లో కొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారన్నారు. చెరువు మధ్యలో రోడ్డు వేశారన్నారు. ఆక్రమణలు తొలగించి చెరువు కాపాడాలని కోరారు.

శ్మశానానికి ప్రైవేటు స్థలమే కేటాయించాలి



ఎస్సీకాలనీవాసులతో శ్మశాన స్థలం విషయమై మాట్లాడుతున్న తహసీల్దారు

రాజుపాలెం, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : శ్మశానికి ప్రభుత్వస్థలం అనుకూలంగా ఉండదని ప్రైవేటు స్థలమే కేటాయించాలని గురువారం తహసీల్దారు వెంకటేశ్వర్లుకు ఆ కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. ఎస్సీ కాలనీ వాసులకు స్థలం కావాలని అర్జీ పెట్టుకోవడంతో ఆయన కాలనీవాసులతో మాట్లాడుతూ ఎస్సీ కాలనీవాసులకు ఇంటి నిర్మాణం కోసం గతంలో 4 ఎకరాల 30 సెంట్లు కేటాయించడంతో అందులో సగభాగం నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని మిగిలిన స్థలం ఖాళీఉండడంతో శ్మశానానికి ఉపయోగించుకోవాలని ఆర్డీఓ తెలిపినట్లు తహసీల్దార్ ప్రజలకు వివరించారు. అయితే ఆ స్థలం కుందూకు వరదలు వచ్చినపుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అందుకే గత కొన్నేళ్లుగా ఆ స్థలం బీడుగా ఉందన్నారు. రైతులతో భూమి కొని శ్మశాన స్థలం కేటాయించాలని లేదంటే ఈ స్థలం మాకు వద్దని ప్రజలు మూకుమ్మడిగా తహసీల్దారుకు స్పష్టం చేయడంతో ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలుపుతామని తహసీల్దారు వెల్లడించారు.

పీర్ల పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

కలసపాడు, జూలై 10 (ఆంధ్రజ్యోతి): పీర్ల పండుగను అందరు కలిసికట్టుగా ప్రశాంతంగా జరుపుకోవాలని పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులు, కలసపాడు ఎస్ఐ తిమోతిలు ప్రజలకు సూచించారు. మండలంలోని చింతలపల్లె, తంబల్లెపల్లె, ఎగువ రామాపురంలో చివరి రోజు జరిగే పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో వారు పర్యటించి ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు వివరించారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు




ప్రత్యేక అలంకరణలో సాయిబాబా



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

బద్వేలుటౌన్, జులై 10 (ఆంధ్రజ్యోతి) : గురుపౌర్ణమిని పురస్కరించుకొని బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. తెలుగుగంగ కాలనీ సాయినగర్‌లో వెలసిన దత్తసాయిబాబా ఆలయంలో వేకువజాము నుంచే సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగడ హారతి, పంచామృతాభిషేకం నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా సమీప గ్రామీణ ప్రాంతాల నుంచి భక్తులు సుమారు 20వేల మంది తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. మధ్యాహ్నం సుమారు 20వేల మందికిపైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి దత్తసాయిబాబా ఆలయంలో మేళతాళాలతో, ప్రత్యేక పుష్పాంకరణతో సాయిబాబా పల్లకి సేవలు, సాయిభజనలు నిర్వహించారు. అనంతరం రాత్రి తేజ్‌హారతి నిర్వహించారు.



ప్రొద్దుటూరు టౌన్‌లో: గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని వివిధ ఆలయాల్లో వేడుకలను వైభవంగా నిర్వహించారు. దొరసానిపల్లె షిరిడీ సాయిబాబా ఆలయంలో స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. స్వామివారికి పంచామృతాభిషేకం, గోక్షీరాభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరించారు. వసంతపేటలోని సాయిబాబా ఆలయం, వైఎంఆర్ కాలనీలోని సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్తపీఠంలో దత్తాత్రేయ లోకకల్యాణార్థం గణపతి, నవగ్రహ, దత్తాత్రేయ హోమాలు నిర్వహించారు. వివిధ ఆలయాల్లో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఆలయాల్లో దుమి చుట్టూ ప్రదక్షణలు చేశారు.

జమ్మలమడుగులో: జమ్మలమడుగులో గురువారం గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. షిరిడీ జ్ఞానసాయిబాబా మందిరంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు చేసి మొక్కుకున్నారు. కోవెలకుంట్ల రోడ్డులోని దత్తసాయిబాబా మందిరంలో మోరగుడి, దొమ్మరనంద్యాల, జమ్మలమడుగు, పెద్దముడియం ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరు కాగా వారికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

అట్లూరులో : మండలంలోని కొండూరు షిరిడీ సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయినాథున్ని దర్శించుకున్న భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కోటపోలేరమ్మకు ఆషాడ సారె సమర్పణ



పోలేరమ్మకు సారె తీసుకువస్తున్న మహిళలు

పోరుమామిళ్ల, జూలై 10 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీపరిధి లోని రంపాడు రోడ్డులో వెలసిన కోటపోలేరమ్మకు, చౌడమ్మకు ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారికి సారె, వడిబియ్యంతో మహిళలంతా కలిసి ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. గురువారం భక్తులందరూ స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుంచి వడిబి య్యం ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు.